# మనం
## నల్లగొండ
### సూర్యాపేట, యాదాద్రి భువనగిరి

శుక్రవారం | 17 నవంబర్ 2023 | పేజీలు: 10




## ఎక్సైజ్ శాఖ ఆధ్వర్యంలో బెల్టు దుఖాణాలపై దాడులు

– 24కేసులు నమోదు, 2బైక్‌లు స్వాధీనం

**హుజూర్‌నగర్,నవంబర్16,మనంన్యూస్:** నియోజకవర్గ పరిధిలోని హుజూర్‌నగర్ ఎక్సైజ్ సిబ్బంది, సూర్యపేట డీటీఎఫ్, నల్గొండ ఎన్‌ఫోర్స్‌మెంట్ సిబ్బంది ఆధ్వర్యంలో గురువారం పలు బెల్టు దుఖాణాలపై దాడులు నిర్వహించారు. ఈ దాడులలో 110బీర్లు, 235లిక్కర్ బాటిల్స్ స్వాధీనం చేసుకుని, 24మంది వ్యక్తులపై కేసు నమోదు చేసి, 2బైక్‌లను స్వాధీనం చేసుకున్నారు. అవిరేణికుంట తండాకు చెందిన బానోత్ వేణు, ధారవత్ సంతోష్‌లు మోటర్ సైకిళ్‌పై తరలిస్తున్న 30లీటర్ల నాటుసారా స్వాధీనం చేసుకుని బైక్ సీజ్ చేయడం జరిగింది. మండల పరిధిలోని అమరవరం గ్రామానికి చెందిన గురువారెడ్డి, వీరబాబులు 10లీటర్ల సారా తలిస్తుండగా సారాతో పాటు బైక్‌ను సీజ్ చేయడం జరిగింది. పలు తండాలు, గ్రామాల్లో సారా విక్రయిస్తున్న 9మందిని అదుపులోకి తీసుకుని వారిపై కేసులు నమోదు చేశారు. లాలితండా, బిల్యానాయక్ తండా, కొత్త తండా శివార్లలో పొలాలలో దాచిన 3900 లీటర్ల బెల్లంవాష్‌ను ధ్వసం చేసి కేసు నమోదు చేసిన్నట్లు ఎక్సైజ్ సీఐ నాగార్జున్‌రెడ్డి తెలిపారు. ఈ దాడులలో ఎస్ఐలు వెంకన్న, జగన్‌మోహన్‌రెడ్డి, దివ్య, సిబ్బంది నాగయ్యే, రవి, నాగరాజు, నరేష్, ప్రవీణ్, నాగమణి, ధనుంజయ్, ఎన్ఫోర్స్మెంట్ సిబ్బంది, డీటీఎఫ్ సిబ్బంది ఉన్నారు.

# అభ్యర్థుల్లో... అలజడి...?




- కోవర్టులు..... కొంపముంచేనా......!
- ఎవరిని నమ్మాలో తెలియక త్రిశంక స్వర్గంలో నేతలు
- తలలు పట్టుకుంటున్న ప్రధాన పక్షాల అభ్యర్థులు
- చిత్తశుద్ధితో పని చేయకుంటే విజయంపై తీవ్ర ప్రభావం
- వివిధ పార్టీ అభ్యర్థులతో.... మంతనాలు.... బుజ్జగింపులు
- అన్ని పార్టీల్లో సైతం ఇదేతంతు



**సూర్యాపేట నవంబర్ 16 మనం ప్రతినిధి:** అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ దగ్గర పడుతున్న కొద్ది ప్రధాన పార్టీలలో..... అలజడి మొదలైంది.... బుధవారం అభ్యర్థుల ఉపసంహరణ పూర్తికావడంతో బరిలో నిలిచే అభ్యర్థులు ఆయా పార్టీలతో జోరుగా మంతనాలు జరుపుతున్నారు... ఎవరికి వారే తమ పార్టీ విజయం కోసం తనదైన శైలీలో పావులు కదుపుతు వస్తున్నారు.... ఇందులో భాగంగానే అన్ని ప్రధాన పక్షాల పార్టీలలో కోవర్టుల బెడద మొదలైంది... ఎలాగైనా సరే ఎన్నికల్లో గెలుపొందాలనే మిగతా 2లో...

## మున్సిపాలిటీ పరిధిలో వంద శాతం పోలింగ్ నమోదు అయ్యేలా చర్యలు తీసుకోవాలి



**భువనగిరి, నవంబర్ 16 (మనం న్యూస్):** మున్సిపాలిటీల పరిధిలో వంద శాతం పోలింగ్ నమోదు అయ్యేలా చర్యలు తీసుకోవాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ హనుమంతు కే.జెండగే అధికారులకు సూచించారు. గురువారం నాడు భువనగిరి మున్సిపల్ కార్యాలయ సమావేశ మందిరంలో ఆయన భువనగిరి మున్సిపల్ పరిథిలోని బూత్ లెవల్ అధికారులు, రీసోర్ పర్సన్స్, సూపర్వైజర్లతో మాట్లాడుతూ, పట్టణాలలో ఓటింగ్ శాతం తక్కువగా నమోదవుతున్న దృష్ట్యా ఓటింగ్ శాతం పెరిగేలా చర్యలు తీసుకోవాలని, ప్రతి ఒక్కరూ తమ ఓటు వినియోగించుకునేలా, వంద శాతం ఓటింగ్ కోసం క్షేత్రస్థాయిలో కార్యాచరణ ఉండాలని సూచించారు. బూత్ లెవల్ ఆఫీసర్లు ఈనెల 21 లోగా ప్రతి ఇంటికి వెళ్లి ప్రతి ఓటరుకు అందేలా ఓటరు ఇన్ఫర్మేషన్ స్లిప్పులు పంపిణీ చేయాలని, ఏరోజు ఎక్కడ, ఎలా పంపిణీ చేసే వివరాల షెడ్యూలు రాజకీయ పార్టీల ప్రతినిధులకు తెలుపాలని, స్లిప్స్ తో పాటు ప్రతి ఇంటికి ఓటరు గైడ్ అందించాలని, అలాగే ప్రతి ఓటరుకు సి-విజిల్ యాప్ పై అవగాహన కలిగించే కరపత్రం అందించాలని, ఓటరు స్లిప్స్ పంపిణీలో సెక్టార్ అధికారులు పర్యవేక్షణ చేయాలని, స్లిప్స్ పంపిణీలో తప్పనిసరిగా రశీదు తీసుకోవాలని తెలిపారు. స్లిప్స్ పంపిణీపై ప్రతి రోజూ ఎన్ని పంపిణీ చేసిన వివరాలను పోలింగ్ స్టేషన్, నియోజక వర్గం వారిగా రిపోర్టులు సమర్పించాలని తెలిపారు. పంపిణీ కాని స్లిప్స్, సంబంధిత రశీదులు 22 వ తేదీ నాడు రిటర్నింగ్ అధికారికి అందచేయాలని సూచించారు. క్షేత్రస్థాయిలో రీసోర్స్ పర్సన్స్, సూపర్వైజర్లు వార్డులలో ప్రజలకు ఓటు యొక్క ప్రాధాన్యతను వివరించాలని, ఓటు వేయడం ప్రతి మిగతా 2లో...

## నకిలి విత్తనాల కలకలం

- కంపెనీ ప్రతినిధులను నిర్భదించిన రైతులు
- వ్యవసాయ అధికారుల విచారణ
- పోలీసు అధికారుల విచారణ





**చింతలపాలెం,నవంబర్16, మనంన్యూస్:** హుజూర్ నగర్ నియోజకవర్గ పరిధిలోని చింతలపాలెం, మేళ్ళచెర్వు, మఠంపల్లి మండలాలకు చెందిన సుమారు 3వేలా మంది రైతులు 1500ల ఏకరాలలో సాగు చేసిన మిరప పంట 120 రోజులు దాటిన దిగుబడి రావాల్సి ఉండగా పంట ఎదుగుదల లేకపోవడంతో లబోదిబోమంటూ గురువారం మండల కేంద్రానికి వచ్చిన కంపెనీ ప్రతినిధులను నిర్భదించారు. ఎస్ డబ్యూ-450 కంపెనీకి చెందిన మిరప విత్తనాలతో చింతలపాలెం మండలంలో 5 నర్సరీలు ఏర్పాటు చేసి ఆ నర్సరీలలో పెరిగిన మిరప మొక్కలను రైతులకు ఒక్కొక్క మిరప మొక్క 1.25పైసలకు అమ్మారు. ఈ మొక్క నాటిన 110రోజులలో పంట దిగుబడికి రావాల్సి ఉండగా 120రోజులు దాటిన మొక్క పూర్తి స్థాయిలో ఎదగక పంట దిగుబడి రాకపోవడాన్ని గమనించిన రైతులు

మిగతా 2లో...

## తెలంగాణ ప్రభుత్వంలో విద్యార్థుల ఆత్మహత్యలు పెరిగాయి:ప్రొఫెసర్ కోదండరామ్

- స్వరాష్ట్రంలో తెలంగాణ ప్రజల ఏ ఆకాంక్ష నెరవేరలేదు:ఎంపీ ఉత్తమ్ కుమార్ రెడ్డి
- కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే అన్ని ఉద్యోగాలకు నోటిఫికేషన్ విడుదల చేస్తాం:ఉత్తమ్ పద్మావతి
- తెలంగాణ - ప్రజల ఆకాంక్షలు కర్తవ్యాల సదస్సులో.. ఎంపీ ఉత్తమ్, ప్రొఫెసర్ కోదండరాం






**కోదాడ,నవంబర్ 16(మనం న్యూస్):** ఎంతో మంది విద్యార్థుల బలిదానాలతో తెచ్చుకున్న తెలంగాణలో ఇప్పటి కూడా ఉద్యోగాలు లేక ఎంతోమంది విద్యార్థులు ఆత్మహత్యలు చేసుకుంటున్నారని ఎంపీ ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు.గురువారం కోదాడ పట్టణం లోని ఎం ఎస్ కళాశాల ఆడిటోరియంలో నిర్వహించిన 10ఏళ్ల తెలంగాణ - ప్రజల ఆకాంక్షలు కర్తవ్యాల సదస్సు లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు.గత ఎన్నికల్లో ఇంటికో ఉద్యోగం ఇస్తామని ప్రకటించిన బీఆర్ఎస్ ప్రభుత్వం ఎన్నికల హామీలు విస్మరించింద న్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ఉద్యోగ నోటిఫికేషన్ విడుదల చేస్తామన్నా ప్రొఫెసర్ కోదండరాం మాట్లాడుతూ విద్యార్థులే తెలంగాణ ఉద్యమానికి ఊపిరి పోసారన్నారు.స్వరాష్ట్రం లో తెలంగాణ ప్రజల ఏ ఒక్క ఆకాంక్ష నెరవేరలేదన్నారు. తెలంగాణ ప్రభుత్వంలో ప్రశ్నించే హక్కును కోల్పోయామన్నారు. అక్రమ అరెస్టులు నిర్బంధాలు తెలంగాణ రాష్ట్రంలో గత పదేళ్ల మిగతా 2లో...

## తెలంగాణ ప్రభుత్వంలో విద్యార్థుల ఆత్మహత్యలు పెరిగాయి:ప్రొఫెసర్ కోదండరామ్

(మొదటి పేజీ తరువాయి)

కాలంలో పెరిగా యన్నారు. నియంతృత్వ విధానాలు తెలంగాణ రాష్ట్రంలో పాలకులు కొనసాగిస్తున్నారని విమర్శించారు.తెలంగాణ ఉద్యమకారులకు స్వరాష్ట్రంలో గుర్తింపు లేకుండా పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు.పోటీ పరీక్షలన్నీ స్కాములుగా మారాయి అన్నారు.నిరుద్యోగం తీవ్రంగా పెరిగిందన్నారు.విద్యార్థి నిరుద్యోగ యువత ప్రజాస్వామ్య హక్కుల కాపాడటం కోసం ఏకం కావాలన్నారు.ఈ సమావేశంలో కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి ఉత్తమ్ పద్మావతి,మాజీఎమ్మెల్యే వేనేపల్లి చందర్రావు,చింతకుంట్ల లక్ష్మీనారాయణ రెడ్డి,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పందిరి నాగిరెడ్డి,బంగారు నాగమణి,ఎమ్మెస్ కళాశాల సీఈవో ఎస్ ఎస్ రావు,బండారు శ్రీనివాసరావు,బజ్జూరి వెంకటరెడ్డి,యుగంధర్ రెడ్డి,ధర్మార్జున్,ఈదుల కృష్ణయ్య,డేగ కొండయ్య తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపాలిటీ పరిధిలో వంద శాతం పోలింగ్ నమోదు అయ్యేలా చర్యలు తీసుకోవాలి

(మొదటి పేజీ తరువాయి)

ఒక్కరి కనీస బాధ్యత అని తెలిసేలా అవగాహన కలిగించాలని, ప్రశాంతంగా, పారదర్శకంగా నిర్వహించబడే ఎన్నికల ప్రక్రియకు సి-విజిల్ యాప్ చాలా తోడ్పడుతుందనే విషయం ప్రజలకు తెలిసేలా తమ కార్యాచరణ ఉండాలని, ఎన్నికల నిబంధనల ఉల్లంఘనలపై బాధ్యత గల పౌరునిగా సి-విజిల్ యాప్ ద్వారా ఫిర్యాదులు చేస్తే 100 నిమిషాలలో పరిష్కరించడం జరుగుతుందనే విషయాలను వివరించాలని, సి - విజిల్ పై విస్త్రత ప్రచారం కల్పించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో భువనగిరి మున్సిపల్ కమిషనర్ నాగిరెడ్డి, స్పెషల్ డిప్యూటీ కలెక్టరు నాగలక్ష్మి, సెక్టార్ అధికారులు పాల్గొన్నారు.

## నకిలి విత్తనాల కలకలం

(మొదటి పేజీ తరువాయి)

మోసపోయామని గుర్తించారు. ఇదే విషయాన్ని చింతలపాలెం మండలానికి చెందిన రైతులు మండల వ్యవసాయ అధికారులకు ఫిర్యాదు చేశారు. గురువారం మండలానికి వచ్చిన కంపెనీ ప్రతినిధులను ఎస్ డబ్ల్యూ-450సాగు చేసిన రైతులందరూ వారిని నిర్భదించారు. ఇప్పటికే చింతలపాలెం, మేళ్ళచెర్వు, మఠంపల్లి మండలాలలో 3వేల మంది రైతులు 1500ల ఏకారలలో సాగు చేయగా అందరూ నష్టపోయారని ఈ పంట సాగుకు ఏకారాకి రూ. 25వేలు పెట్టుబడి పెట్టామని దిగు బడి రాకపోవడంతో మాకు ఆత్మహత్యలే శరణ్యమన్నారు. కంపెనీ నుండి నష్టపరిహారం అందించాలని వారు డిమాండ్ చేశారు. కంపెనీ ప్రతినిధులను నిర్భదించిన విషయం తెలుసుకున్న పోలీసులు అక్కడికి చేరుకుని రైతులతో మాట్లాడారు. వ్యవసాయ అధికారులు ఈ విషయమై ఉన్నతాధికారులకు తెలియజేసి పంట దిగుబడి రాకపోవడానికి గల కారణాలు పరిశీలించేందుకు నివేధికలు అందజేస్తామన్నారు. నివేధిక రాగానే రైతులకు న్యాయం చేస్తామన్నారు. కంపెనీ ప్రతినిధుల నుండి నష్టపరిహారం అందజేస్తామని హామీ ఇచ్చారు.

## విద్యుత్‌ఘాతంతో వ్యక్తి మృతి



**నడిగుడెం నవంబర్ 16 మనం న్యూస్:** ధాన్యంలోడుతో ఉన్న ట్రాక్టర్‌కు విద్యుత్ వైర్లు తగిలి వ్యక్తి మృతి చెందిన ఘటన మండల పరిధిలోని వ ఖ క ం ం ధా పు ర ం గ్రామంలో చోటు చేసుకుంది. ఎస్సై ఏడుకొండలు, స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం గ్రామానికి చెందిన పట్ల సైదులు తన వ్యవసాయ క్షేత్రంలోని వరి ధాన్యాన్ని బుధవారం రాత్రి సమయంలో ట్రాక్టర్‌లో పోసుకుని తన నివాసానికి వస్తున్న క్రమంలో ప్రమాదవశాత్తు విద్యుత్ వైర్లు ట్రాక్టర్‌కు తగలటంతో సైదులు మృతి చెందాడని తెలిపారు. మృతుడు సైదులు కూమారుడు నాగరాజు ఇచ్చిన పిర్యాధుతో కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.

# అభ్యర్థుల్లో... అలజడి...?

(మొదటి పేజీ తరువాయి)

లక్ష్యంతో ఆయా పార్టీలకు చెందిన అభ్యర్థులే కాకుండా కొన్ని వార్డులలో ప్రజాప్రతినిధులను మచ్చిగా చేసుకునే పనిలో పడ్డారు..... ఇటీవల ఒక పార్టీ నుండి మరోపార్టీకి జంపు అయిన నేతలు పెద్దమొత్తంలో డబ్బును తీసుకుంటున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి..... ఈ నేపథ్యంలో ఆయా పార్టీల్లో కోవర్టులుగా తయారై మధ్యవర్తిత్వాలు చేస్తు పార్టీలకు అతీతంగా కోవర్టులుగా మరుతున్నారు.... ఎవరిని నమ్మాలో, ఎవరిని నమ్మకూడదో తెలియక త్రిశంక స్వర్గంలో ఆయా పార్టీల నేతలు అయోమయానికి గురవుతున్నారు....... ఇప్పటికే గ్రామ, మండల స్థాయిలో అధికార బిఆర్ఎస్ పార్టీలో అలకబూనిన నేతలకు గాలం వేసే పనిలో ప్రత్యర్థులు తమ కోవర్టులను రంగంలోకి దింపారు..... మరోపక్క ప్రధాన పార్టీల దిగువ శ్రేణి నాయకులను అధికార పార్టీలోకి లాగేందుకు గులాబి నేతలు వ్యూహ ప్రతివ్యూహాలు రచిస్తున్నారు...... ఏ ఒక్క అవకాశం దొరికిన అభ్యర్థిని తమ పార్టీలో చేర్చుకునేందుకు సై అంటున్నారు..... ఇప్పటికే రాత్రివేళలో పార్టీలకు అతీతంగా మందు విందు దావతులు జోరుగా కొనసాగుతున్నాయి..... అయితే దావతులు ఇచ్చిన అభ్యర్థుల పట్ల దావతులు తీసుకున్నవారు ఎంతవరకు చిత్తశుద్ధితో సహకరిస్తారో వేచి చూడాల్సిందే..... దిగువ శ్రేణి నాయకులను నమ్ముకుని వారికి తులమోఫలమో అప్పజెప్పుతున్న అభ్యర్థులకు అప్పజెప్పుతు పెద్ద ఎత్తున డబ్బు ఖర్చుచేస్తున్న అభ్యర్థులకు విజయం సాధిస్తామో, లేదా అనుభవం మిగిలిపోతుందో అన్న ఆందోళన కంటిమీద కునుకులేకుండా చేస్తున్నట్లు తెలుస్తుంది.....

**ఓటర్లకు పండుగే పండుగా...**

ఉమ్మడి జిల్లాలోని అన్ని నియోజకవర్గాలలో పోటీ చేస్తున్న అభ్యర్థులలో ఇప్పటికే కొందరు కింది స్థాయి నాయకుల ద్వారా డబ్బు పంపిణి కార్యక్రమానికి తెరలేపుతున్నట్లు తెలుస్తుంది.... గ్రామీణా ప్రాంతాల్లోని ఓటర్లకు ఓటుకు ఒక రేటును నిర్ణయించి కాసుల పంపిణికి కిందిస్థాయి నాయకులు శ్రీకారం చుట్టినట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి... ఏది ఏమైన మరో పక్షం రోజుల పాటు ఓటర్లకు పండుగేపండుగా అని చెప్పడంలో సందేహించాల్సిన పని లేదు.....

# మునుగోడును మరెంతో అభివృద్ధి చేసి చూపిస్తా గెలిపించండి



**సంస్థాన్ నారాయణపురం,నవంబర్ 16, మనం న్యూస్ :** కొమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి, కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డిలు గెలిచి ఈ ప్రాంతం ఏమాత్రం చేయలేదని మునుగోడులో బిజేపి పార్టీని గెలిపిస్తే ఐదు ఎండ్లలోనే అన్ని రకాల వసతులతో అభివృద్ధి చేసి చూపెడుతామని మునుగోడు నియోజక వర్గ బిజేపి పార్టీ అభ్యర్థి చలమల్ల కృష్ణారెడ్డి అన్నారు. గురువారం మండలంలోని గుజ్జ, మల్లారెడ్డిగూడెం, రాజన్నబావి, గోల్లగూడెం, అల్లందేవిచేరువు, నాగవారిగూడెం, కొతులాపురం, గుడిమల్కాపురం, మహ్మదాబాద్, చిమిర్యాల, శేరిగూడెం, మర్రిగూడెం, సర్వేల్ గ్రామాల్లో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా చలమల్ల కృష్ణారెడ్డి మాట్లాడుతూ కాంగ్రేస్ పార్టీ లేదని, చనిపోయిందని జేండాను కిందపడేసి పోయిన ఆహంకారీ రాజగోపాల్‌రెడ్డి పార్టీ మారితే ఆదే పార్టీ జేండాను భూజాలపై వేసుకోని కాంగ్రేస్ పార్టీ కార్యకర్తలను, పార్టీని కాపాడుకుంటు వ చ్చి మునుగోడు నియోజక వర్గం నుండి పోటీ చేదామనుకుంటే రాజగోపాల్‌రెడ్డి తిరిగి కాంగ్రేస్ పార్టీలోకి వచ్చి నోటి కాడి బుక్కను లాగేసుకున్నట్లు లాగేసుకున్నారని, అలాంటి ఆహంకారికి మునుగోడు ఎన్నికల్లో తగినబుద్ధి చేప్పాలని, తాను గెలిచిన మునుగోడులో ఏలాంటి అభివృద్ధి పను చేయలేదని, ఏ పనులు చేయలేని రాజగోపాల్‌రెడ్డిని తిరిగి ఏలా ఓట్లు అడగడానికి వచ్చారని అయన అన్నారు. మునుగోడులో బీఆర్ఎస్ అభ్యర్థి కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి ప్రతి గ్రామంలో అన్నదమ్ముల ఇంట్ల పంచాయతీలు పెట్టి రాజకీయం చేస్తున్నారని, మునుగోడు ఉప ఎన్నికల్లో ఇచ్చిన హామిల్లో ఏ ఒక్క పనుల చేయలేదన్నారు. ప్రతి ఇంటి ముందు వేసి సిసి రోడ్ల నిదులు కేంద్ర ప్రభుత్వ నిధులన్నారు. మునుగోడు నియోజక వర్గాన్ని అభివృద్ధి చేయాడానికే తప్ప ఏ పదవులు, డబ్బుల కోరకు ఆశించి రాలేదన్నారు.. మునుగోడులో బిఆర్ఎస్, కాంగ్రేస్ పార్టీలకు అవకాశం ఇచ్చారు, ఇప్పటికైనా ఒక్కసారి బిజేపి పార్టీకి అవకాశం కల్పించాలని కోరారు. అల్లాందేవిచేర్వు గ్రామంలోని ఇద్దరు చిన్నారులు దాచిపెట్టుకున్న డబ్బులను చలమల్ల కృష్ణారెడ్డి ఖర్చుల నిమితం అందజేశారు. ఈ కార్యక్రమంలో బిజేపి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గోన్నారు.

# మంత్రి ఎందుకు బాధితులకు సమాధానం చెప్పడంలేదుః వట్టె




**సూర్యాపేట టౌన్ నవంబర్ 16 మనం న్యూస్ః** మెడికల్ కాలేజీలో ఉద్యోగాలు ఇప్పిస్తానని చెప్పి 42 మంది నిరుద్యోగుల నుండి 63 లక్షలు వసూలు చేసి మోసం చేసిన మంత్రికి బందువైన జిఎస్ సెక్యూరీటి మ్యాన్ పవర్ అవుట్ సోర్సింగ్ ఏజేన్సి నిర్వహకులు మధుసుధన్‌రెడ్డిపై చర్యలు ఎందుకు తీసుకోవడంలేదని బిఎస్పీ ఎమ్మెల్యే అభ్యర్థి వట్టె జానయ్య యాదవ్ అన్నారు. గురువారం పట్టణంలోని ఆ పార్టీ కార్యాలయంలో 20వ వార్డు కౌన్సిల ర్ అన్నెపర్తి రాజేష్, పెన్‌పహాడ్ మండలం సీనియర్ బిఆర్ఎస్ పార్టీ నాయకులు మామిడి శోభన్ బాబులు జానయ్య సమక్షంలో బిఎస్పీలో చేరారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ..... ప్రజలు ఎల్లప్పుడు అండగా ఉండి పని చేస్తున్న మంత్రి ఎందుకు నిరుద్యోగులను అన్యాయం చేసిన ఏజేన్సిపై చర్యలు తీసుకుని మీకు అండగా ఉంటానని వారితో చెప్పడంలేదని ప్రశ్నించారు. ఇలా మంత్రి జగదీష్‌రెడ్డి అగ్రకులాల వారికి లాబ్ధి చేకూరేలా వారికి వత్తాసుపలుకుతు, బహుజనలపై చూపుతున్న వైఖరి నచ్చకనే అధికార పార్టీ నుండి బడుగుబలహీన వర్గాలకు అండగా ఉండే పార్టీ బిఎస్పీలోకి చేరుతున్నారని, మంత్రి పక్కన ఉండే అగ్రకులాల వారిని ఒక విధంగా బహుజనలను ఒక విధంగా చూస్తాడని, ఆ అవమానాలు భరించలేక అనేక మంది బిఎస్పీలోకి చేరుతున్నారని, మంత్రిని కలవాలంటే ఎంతో ప్రయాసలు పడాల్సిన పరిస్థితి అని, ఆయన గెలుపు కొరకు కింది స్థాయి కార్యకర్త రాత్రి పగలు అంటు తేడాలేకుండా శ్రమిస్తే కనీసం వారి బాగోగులు పట్టించుకోలేదని, అగ్రకులాలకు చెందిన వ్యక్తులకు ఉన్న స్వేచ్చ ఎస్సీ, ఎస్టీ, బిసి నాయకులు, కార్యకర్తలకు లేదని, గౌరవ మార్యదలు ఇవ్వని పార్టీ బిఆర్ఎస్ అని విమర్శించారు. ఇదేమని ప్రశ్నించిన బహుజనులపై అక్రమ కేసులుబనాయించి, హరిగోస పెడుతున్నాడని, బిఎస్పీలోకి చేరిన వారిని అర్ధరాత్రి పోలీస్ స్టేషన్‌కు పిలించి తనపై నిరాధరమైన తప్పుడు కేసులు పెట్టిస్తున్నాడని, మా జాతీ బిడ్డలు మా పార్టీలోకి వస్తుంటే అడ్డుకోడానికి నీవెవరని ప్రశ్నించారు. నియోజకవర్గంలో ఏగ్రామానికి వెళ్లిన మంత్రిని అక్కడి ప్రజలు ఎదిరించి గెదువుతున్నారని, మంత్రిని ఎదిరించిన వీర వనితలు, రుద్రమాదేవిలు, నా ఆడబిడ్డల కాళ్లు కడిగితే తనని అపహస్యపాలు చేస్తున్నాడని, దొరాహంకారం ఎంతోకాలం చెల్లదని, ఇలాగే సూర్యాపేట కాంగ్రెస్ ఎమ్మెల్యేగా గెలిచి ఇక్కడి ప్రజలను భయబ్రాంతులకు గురి చేసిన తన కుడి, ఎడమ భుజాలను, ఎమ్మెల్యే గెలువనీయకుండా చేసి ఇక్కడి నుండి గెట్టించారని, నాడు భయటకు వెళ్లాలంటే ప్రాణాలను గుప్పిట్లో పెట్టుకోవాల్సిన పరిస్థితి ఉండేదని, చైతన్య వంతమైన ఇక్కడి ప్రజలు దీనిని ఆలోచించి బిఎస్పీని గెలిపించాలని కోరారు. దొరల అహంకారానికి గురై ఆత్మవంచనతో అక్కడే ఉండకుండా బహుజన బిడ్డనైన తనను ఎమ్మెల్యే గా గెలిపించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ నాయకులు గండూరి కృపాకర్, గండూరి రమేష్, చాంద్‌పాషా తదితరులు పాల్గోన్నారు.

# కేసీఆర్ పాలనలో రాష్ట్రం సుభిక్షం

**సూర్యాపేట టౌన్ నవంబర్ 16 మనం న్యూస్ః** ఉమ్మడి రాష్ట్రంలో ఎన్నో ఒడిదుడుకులను ఎదుర్కొన్న ఇక్కడి ప్రజలకు స్వరాష్ట్రం సిద్ధించిన తర్వాత సిఎం కేసిఆర్ పాలనలో రాష్ట్రం సుభిక్షంగా ఉందని, సబ్బండ వర్గాలకు సంక్షేమ పథకాలు అందుతున్నాయని, ప్రజల ఆకాంక్షలను నేరవేర్చిన ప్రభుత్వం బిఆర్ఎస్ ప్రభుత్వమని, మరోసారి హ్యాట్రిక్ విజయాన్ని బిఆర్ఎస్ పార్టీకి అందించాలని మంత్రి గుంటకండ్ల జగదీష్‌రెడ్డి సతీమణి సునీత అన్నారు. గురువారం పట్టణంలోని 6వ వార్డు దాసాయిగుడెంలో గడపగడపకు బిఆర్ఎస్ పార్టీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ..... రాష్ట్రంలో సిఎం కేసిఆర్ అన్ని వర్గాల వారి సంక్షేమం కోసం పథకాలు తీసుకుని



వచ్చారని, సూర్యాపేట నియోజకవర్గంలోని 2014 ముందు ఉన్న గత పాలకులు పట్టించుకోని సమస్యలను ఒక్కొక్కటిగా పరిష్కరిస్తు, నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో ముందంజలో ఉంచారని, పట్టణంలోని ప్రజలు గత పాలకుల హయంలో మూసి మురికి నీరు త్రాగేవరని, బిఆర్ఎస్ ప్రభుత్వంలో మిషన్ భగీరథ పథకంతో ఆ పరిస్థితిలేకుండా పోయిందని, అధికారంలో ఉన్న సమయంలో పైసా పని చేయని నాయకులు ఇప్పుడు మాయమాటలతో, మోసపూరిత హామీలతో మభ్యపెట్టెందుకు వస్తున్నారని అన్నారు.కాంగ్రెస్, బిజెపిలను నమ్మితే మోస పోతామని, అభివృద్ధి నిరోధకులతో జాగ్రత్తగా ఉండాలని సూచించారు. ఇంటింటికి తిరుగుతు పార్టీ మ్యానిఫెస్టోను వివరించారు.

# అభివృద్ధి సంక్షేమమే గెలిపిస్తాయి

- ఇంటింటికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు
- అభివృద్ధి చేశా ఆశీర్వధించండి
- ఎన్నికల ప్రచారంలో ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి

**హుజూర్‌నగర్(గరిడేపల్లి),నవంబర్16,మనంన్యూస్ :** హుజూర్‌నగర్ నియోజకవర్గంలో చేసిన అభివృద్ధి పనులు, ప్రభుత్వ సంక్షేమ పథకాలే మళ్ళీ తనను గెలిపిస్తాయని ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా గురువారం గరిడేపల్లి మండల పరిధిలోని అప్పన్నపేట, రామచంద్రాపురం, కొదండరాంపురం, ఎల్‌బీనగర్, అభిరెడ్డిగూడెం, లక్ష్మీపురం, సర్వారం, కొండాయి గూడెం, గానుగబండ, పరెడ్డిగూడెం, గారకుంటతండా, గంగానగరం, కలమలచెర్వు, సీత్లాతండా, వెంకట్‌రామపురం, గరిడేపల్లి, పొనుగోడు గ్రామాల్లో





పర్యటించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి మాట్లాడుతూ... జనం మధ్య ఉంటూ నియోజకవర్గ అభివృద్దే లక్ష్యంగా పనిచేస్తూ 100 శాతం ప్రజలకిచ్చిన హామీలు అమలు చేస్తున్నానన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులైన ప్రజలకు అందిస్తున్న తనను మళ్ళీ ఆశీర్వధించి ఎమ్మెల్యేగా గెలిపించాలన్నారు. ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి ప్రచారం నిర్వహించిన ప్రతి గ్రామంలో, తండాలో ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని డప్పుల చప్పుళ్ళతో కోలాటాలతో, మంగళహారతులతో ఘన స్వాగతం పలికారు. వెంకటేశ్వరస్వామి దేవాలయంలో ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కాసోజు శంకరమ్మ, జల్లేపల్లి వెంకటేశ్వర్లు, జిన్నారెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ కడియం వెంకట్‌రెడ్డి, జెడ్పీటీసీ పోరెడ్డి శైలజరవీందర్‌రెడ్డి, ముఖ్యనాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## మాదిగలకు తీరని అన్యాయం చేసిన పార్టీ కాంగ్రెస్



**తుంగుతుర్తి నవంబర్ 16 మనం న్యూస్ః** నియోజకవర్గంలోని మాదిగ సామాజిక వర్గానికి తీరని అన్యాయం చేసిన పార్టీ కాంగ్రెస్ అని, ఆ పార్టీని గెలిపించే ప్రసక్తే లేదని ఆ సామాజిక వర్గం నాయకులు ఆకారపు సైదులు, తడకమళ్ల రవికూమార్‌లు అన్నారు. గురువారం మండల కేంద్రంలోని బిఆర్ఎస్ పార్టీ కార్యాయంలో విలేకరుల సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.... కాంగ్రెస్ పార్టీ మాదిగలను హత్యలు చేసి రౌడీలుగా మార్చిన చరిత్రను ఇంకా ప్రజలు మరువలేదని, అలాంటి పార్టీని గెలిపించేదేలేదని వెల్లడించారు. మా సామాజిక వర్గానికి తొమ్మిదిన్నర ఏండ్లలో ఎన్నో పదవులను ఇచ్చి, మా జాతి అభ్యున్నతికి కృషి చేసిన ఎమ్మెల్యే గాదరి కిషోర్‌కు పూర్తి మద్దతునిస్తామన్నారు. రాజకీయంగా అన్ని రంగాలలో తమకు సముచిత స్థానం ఇచ్చిన గాదరి కిషోర్‌కూమార్‌ను రాబోయే ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటువేసి గెలిపించుకుని అసెంబ్లీ పంపుతామని, గులాబి జెండాను నియోజకవర్గంలో ఎగురవేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు పోలేపాక సోమయ్య, వెంకన్న, వీరయ్య, మనోజ్, చంటి, పరమేష్, పరుశురాములు, సోమేష్, విజయ్, వెంకన్న, సైదులు, మల్లేష్, సురేష్ పాల్గొన్నారు.

## ఇంటింటికి కాంగ్రెస్ ఆరు గ్యారెంటీలు ప్రచారం



**మర్రిగూడ, (నవంబర్ 16) మనం న్యూస్:**మండలంలోని తమ్మడపల్లి గ్రామంలో యూత్ కాంగ్రెస్ మండల ప్రెసిడెంట్ బేత వెంకటేష్ యాదవ్ ఆధ్వర్యంలో ఇంటింటికి కాంగ్రెస్ ఆరుగారంటీలను ప్రచారం నిర్యహించడం జరిగింది. మునుగోడు కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ నాయకులు ఖదీర్, బిక్షపతి, నజీర్ కుమార్,మారి ,కొట్టం శ్రీను, వెంకటేష్ గ్రామ శాఖ అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

## కార్తీక మాసంలో సంతోషిమాత ఆలయంలో ప్రత్యేక పూజలు



**సూర్యాపేట టౌన్ నవంబర్ 16 మనం న్యూస్ః** పట్టణంలోని సంతోషిమాత ఆలయంలో కార్తీక మాసంలో ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నట్లు ఆలయ అధ్యక్ష కార్యదర్శులు నూక వెంకటేశం, బ్రాహ్మండ్లపల్లి మురళీధర్‌లు తెలిపారు. గురువారం ఆలయంలోని ఆధ్యాత్మిక గ్రంథాలయంలో కార్తీక మాస పూజల కరపత్రాన్ని కమిటీ సభ్యులతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ..... ఈ నెల రోజుల పాటు ప్రతి రోజు ఉదయం ఆరు గంటల నుండి పది గంటల వరకు శ్రీ సత్యసాంబశివ స్వామికి భక్తులే స్వయంగా గర్భగుడిలో ప్రత్యేక అభిషేకాలు చేసుకునే విధంగా ఏర్పాట్లు చేశామన్నారు. అంతేకాకుండా నాలుగు సోమవారాలు అభిషేకాలు, అన్నాభిషేకం, సత్యనారాయణ స్వామి వ్రతం, ఆకాశదీప పూజ, శివలింగాకృతిలో దీపోత్సవ కార్యక్రమాలు వంటివి నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. డిసెంబర్ 10న ఆత్మకూర్ ఎస్ మండల పరిధిలోని పాత సూర్యాపేట స్టేజి నందుగల సంతోషిమాత ఉద్యానవన క్షేత్రంలో కార్తీకవన సమారాధన మహోత్సవాన్ని చేపడుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు పబ్బా ప్రకాశ్, సోమ శ్రీశైలం, మల్లికార్జున్, ఆలయ మేనేజర్ బచ్చు పురుషోత్తం, తదితరులు పాల్గొన్నారు.

## పార్థివ దేహానికి నివాళులర్పించిన మార్కెట్ కమిటీ చైర్మన్ మర్ల చంద్రా రెడ్డి



**త్రిపురారం నవంబర్ 16 మనం న్యూస్:** త్రిపురారం మండలం బెజ్జికల్ గ్రామానికి చెందిన మాజీ MPTC కందుకూరి అంజయ్య కుమారుడు కందుకూరి మైసయ్య గుండెపోటుతో కారణంగా మరణించడంతో వారి పార్థివ దేహానికి పూలమాలవేసి, నివాళులర్పించి, కుటుంబాన్ని పరామర్శించిన లినిడమానూరు మార్కెట్ కమిటీ చైర్మన్ మర్ల చంద్రా రెడ్డిలి ఈ కార్యక్రమంలో త్రిపురారం BRS మండల పార్టీ అధ్యక్షులు బహునూతల నరేందర్ అనుముల శంకర్ రెడ్డి బెజికల్ మాజీ సర్పంచ్ ఇండ్ల నాగరాజు బొర్రాయిపాలెం సర్పంచ్ కలకొండ సైదయ్య, బండారి ప్రసాద్ మాజీ సర్పంచ్ కోట ఎలేషా 8వార్డ్ నెంబర్ పేరుపంగా రాజు, బైరెడ్డి నర్సిరెడ్డి, వంగాల నాగార్జున, జొన్నలగడ్డ నాగేందర్, శోభన్, రమేష్, నరేందర్, మనోహర్ తదితరులు పాల్గొన్నారు.

## గ్రామాలలో గడప గడపకి ప్రచారం



**త్రిపురారంనవంబర్ 16మనం న్యూస్:** మండలంలోని లిగుడితండా, వస్రంతండా,లక్పతి తండా, గ్రామాలలో గడప గడపకి ప్రచారం నిర్వహించిన నాగార్జున సాగర్ BRS పార్టీ అభ్యర్థి నోముల భగత్ సతీమణి నోముల భవాని గడప గడపకి ప్రచారంలో భాగంగా BRS ప్రభుత్వం సీఎం కెసిఆర్ తోనే రాష్ట్ర ప్రజలు సంతోషంగా ఉన్నారు. నాగార్జున సాగర్ నియోజకవర్గం మరింత అభివృద్ధి కొనసాగలి అంటే ప్రజల మధ్యలో ఉండే నాయకుడు మీ ఇంటి బిడ్డ లిబీ ఆర్ ఎస్ అభ్యర్థి నోముల భగత్‌లి ని భారీ మెజారిటీ తో గెలిపించాలని ప్రజలను నోముల లినోముల భగత్ సతీమణి నోముల భవానిలి కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా రైతు బంద్ డైరెక్టర్ మడుపు వెంకటేశ్వర్లు, ఎంపీటీసీ రవి నాయక్, గ్రామ పార్టీ అధ్యక్షుడు నగర లచ్చు నాయక్, మండల మహిళా అధ్యక్ష కార్యదర్శులు మాధ ధనలక్ష్మి, గగ్గనపల్లి వనజ మండల ST సెల్ అధ్యక్షుడు చంద్ నాయక్,మండల నాయకుడు మద వెంకటేశ్వర్లు గౌడ్, సత్యంపాడ్ తండా సర్పంచ్ లావుడి సేవా,సీనియర్ నాయకుడు ధనవత్ బాలు నాయక్, నగర బాబు నాయక్, డిప్ల,సీనియర్ నాయకుడు సోమ్లా,ధనవత్ సతీష్, ధనవత్ రవి, ఇస్లావత్ రాగ్య, బాలుజీ,భాస్కర్, దూల్య లక్య, పామోజు లింగయ్య చారి, వీర నాయకుడు,గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# కాంగ్రెస్‌తోనే పేదలకు న్యాయం

### –మిర్యాలగూడ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి బిఎల్ ఆర్ –





**అడవిదేవులపల్లి, నవంబర్ 16. (మనం న్యూస్ )** కాంగ్రెస్ పార్టీ ద్వారానే పేదలకు న్యాయం జరుగుతుందనిమిర్యాలగూడ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి బత్తుల లక్ష్మారెడ్డి (బిఎల్ ఆర్ )అన్నారు.బుధవారం మండల కేంద్రం లోని .రెండవ రోజు ఎన్నికల ప్రచారంలో భాగంగా అడవిదేవులపల్లి మండలం లోని దుద్యాతండా, వస్రం తండా,గోన్య తండా చంప్లతండా,బంజారా తండా, ఇంద్రనగర్, గాంధీ నగర్, తాటిచెట్టు తండా,బంగారు గడ్డ, ఉల్చా పాలెం,నల్లమిట్ట తండా, సారె గూడం, నడిగడ్డ, జీలకరకుంట తండా గ్రామాలలో పర్యటించిన ఆయన ఈ నెల 30 వ తారీఖున జరిగే అసెంబ్లీ ఎన్నికలో హస్తం గుర్తుకు ఓటు వేసి తనను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ఓటర్ల ను అభ్యర్థిచారు. గ్రామ గ్రామాన వారికి ఆత్మీయ ఆహ్వానం పలకినారు. వారికి శాలువాలతో ఘనంగా సత్కరించి మహిళలు పెద్ద ఎత్తున హరతులు పట్టారు. ఈ సందర్బంగా బత్తుల లక్ష్మారెడ్డి– BLR చేస్తున్న సేవా కార్యక్రమాలకు ఆకర్షితులైన వివిధ గ్రామాల నుఉడి BRS పార్టీ కార్యకర్తలు, నాయకులు BLR సమక్షంలో కాంగ్రెస్ కండువాలు కప్పుకొని పార్టీలో చేరినారు.. ఈ సందర్బంగా బి ఎల్ ఆర్ మాట్లాడుతూ . పదేళ్లుగా బీఆర్ఎస్ ప్రభుత్వం మాయమాటలతో ప్రజలను నమ్మించే ప్రయత్నం చేసిందన్నా రు. కాంగ్రెస్ అధికారంలోకి వస్తేనే పూర్తి భరోసా ఉంటుందనే నమ్మకంతో యువకులు, ప్రజలు ఉన్నారని పేర్కొన్నారు. బీఆర్ఎస్ పాలనతో విసుగు చెందిన ప్రజలు కాంగ్రెస్‌కు అధికారం కట్టబెట్టడానికి ఎదురు చూస్తున్నారని అన్నారు.బీఆర్ఎస్ పాలనలో రాష్ట్రంలో భూకబ్జాలు పెరిగి పార్టీ కార్యకర్తలకే సంక్షేమ పథకాలుఅందాయని ఆరోపించారు. మండలం అభివృద్ధి చెందాలంటే హస్తం గుర్తుకు ఓటు వేసి కాంగ్రెస్ పార్టీని గెలిపించాలని కోరినారు. బీఆర్ఎస్ ప్రభుత్వానికి రాష్ట్రంలో వ్యతిరేకంగా గాలి వీస్తోందని ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరని చర్చించుకుంటున్నారని అన్నారు. ఈ మార్పుకు అనుగుణంగా ప్రజలు కూడా మారాల్సిన సమయం ఆసన్నమైందని తెలిపారు.కాంగ్రెస్ పార్టీని భారీ మెజార్టీతో గెలిపించాలని పిలుపునిచ్చారు. చేతి గుర్తు కే ఓటు వేయాలని ఓటర్లను అభ్యర్థించారు. సోనియాగాంధీ ప్రకటించిన ఆరు గ్యారెంటీ పథకాలు కాంగ్రెస్ పభుత్వం అధికారంలోకి రాగానే పక్కా అమలు చేస్తామన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వంలో పనులు జరగడం లేదని, మోసపూరిత మాటలు చెప్పడం బీఆర్ఎస్ కు అలవాటు అయిందని మండిపడ్డారు. ప్రజల జీవితాల్లో మార్పు రావాలంటే ప్రజలు ఎన్నికల సమయంలో ఆలోచించి ఓటు వేయాలని కోరారు.నియోజకవర్గ మొత్తం కూడా అర్హులైనటువంటి ప్రతి ఆడపడుచులకు శ్రీ శ్రీనివాస కళ్యాణ శుభమస్తు కిట్లను అందజేశనని అన్నారు.నాకు శాసనసభ్యుడుగా అవకాశం ఇస్తే ఇంకా ఎన్నో సేవా కార్యక్రమాలను చేస్తానని నా సంపాదనలో 80% మిర్యాలగూడ నియోజకవర్గ పేద ప్రజల కోసం అభివృద్ధి కోసం వెచ్చిస్తానని అన్నారు మీ.రందరూ నన్ను ఆదరించి హస్తం గుర్తుపై మీ అమూల్యమైన ఓటును వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని సవినయంగా కోరుకుంటున్నానని అన్నారు. ఈ కార్యక్రమంలో డీసీసీ అధ్యక్షుడు కేతావత్ శంకర్ నాయక్ , బ్లాక్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ పొదిల శ్రీనివాస్, మండల పార్టీ ప్రెసిడెంట్ బాలు నాయక్,బండి నాగేశ్వరావు, గుండా శ్రీను, అన్నే బోయిన మల్లికార్జున్, , కాంగ్రెస్ పార్టీ నాయకులు , కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## పార్థివ దేహానికి పూలమాల వేసిన కాంగ్రెస్ నాయకులు



**త్రిపురారంనవంబర్ 16 మనం న్యూస్:** త్రిపురారం మండలం బెజ్జికల్ గ్రామానికి చెందిన ఆర్టీసీ కండక్టర్ కందుకూరి మైసయ్య అకస్మాతుగా మరణించడం జరిగింది.ఈ విషయం తెలుసుకున్న మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బుచ్చిరెడ్డి, గౌరవ ఎంపీపీ సలహాధారు శ్రీనివాసరెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు భాస్కర్ నాయక్ ,వర్కింగ్ ప్రెసిడెంట్ బిట్టు రవి మండల sc సెల్ అధ్యక్షులు, అంజనపల్లి గ్రామ సర్పంచ్ అవిరెండ్ల వీరయ్య, బెజ్జికల్ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఇండ్ల జానకిరాములు, బాల్తీ రామకృష్ణ, ఇండ్ల వెంకటయ్య, తదితరులు పాల్గొని నివాళులు అర్పించి వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలపడం జరిగింది.

## 25, 37వ వార్డులలో కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి సతీమణి ఇంటింటి ప్రచారం



**నల్లగొండ నవంబర్ 16 (మనం న్యూస్):** నల్లగొండ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ,ఎంపి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డిని గెలిపించాలని కోరుతూ ఆయన సతీమణి సబిత వెంకట్ రెడ్డి గురువారం నల్లగొండ పట్టణంలోని 25, 37 వార్డులలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ప్రతి ఇంటికి వెళ్లి మహిళలకు బొట్టు పెట్టి ఎన్నికల్లో చేయి గుర్తుకు ఓటు వేసి కోమటిరెడ్డి వెంకటరెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని అభ్యర్థించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పేద ప్రజలం దరికీ సంక్షేమ పథకాలు అందాలంటే కోమటిరెడ్డి వెంకటరెడ్డిని గెలిపించుకోవాల్సిన అవసరం ఉందన్నారు.బీఆర్ఎస్ ప్రభుత్వ హాయంలో ప్రజలకు సంక్షేమ పథకాలు అందడం లేదని, దీంతో ప్రజలంతా కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రావాలని, నల్లగొం డలో కోమటిరెడ్డి వెంకటరెడ్డి గెలుపొందాలని కోరుకుంటున్నారని తెలిపారు.నల్గొండ నియోజకవర్గ ప్రజలంతా ఈ ఎన్నికల్లో కోమటిరెడ్డి వెంకట్ రెడ్డిని ఆశీర్వదించి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు.ఈ కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్లు బోయినపల్లి శ్రీనివాస్, జూలకంటి ధనలక్ష్మి శ్రీనివాస్, బుర్రి చైతన్య శ్రీనివాస్ రెడ్డి, గుమ్మల జానకి, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు నాంపల్లి భాగ్య నరసింహ, అబ్బగోని కవిత, కేసాని కవిత, దుబ్బ రూప, వంగాల సుమతి, జూలకంటి స్వాతి, ఆంగోతు మాధవి, షహనాజ్ పర్వీన్, కోమటిరెడ్డి పృథ్వీధర్ రెడ్డి, అలుగుబెల్లి వెంకట్ రెడ్డి, శ్రీధర్ రెడ్డి, ప్రకాష్ రెడ్డి ,శ్రీనివాస్ జేరిపోతుల పురుషోత్తం, లక్ష్మణ్ ,నాగిరెడ్డి పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే రవీంద్ర కుమార్ గెలుపు కోసం గోడకొండ్ల గ్రామంలో బీఆర్ఎస్ నాయకుల విస్తృత ప్రచారం



**చింతపల్లి నవంబర్ 16(మనం న్యూస్)** దేవరకొండ ఎమ్మెల్యే లిరామావత్ రవీంద్ర కుమార్ అత్యధిక మెజార్టీ ఆకాంక్షిస్తూ చింతపల్లి మండలం లిగోడకొండ్ల గ్రామంలో బీఆర్ఎస్ శ్రేణులు గురువారం ఇంటింటి ప్రచారం ముమ్మరంగా నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమంలో లిబీఆర్ఎస్ జిల్లా నాయకులు మాస భాస్కర్, మల్లోజు జగన్ చారి, గ్యార పోచయ్య, గడ్డం శేఖర్ గౌడ్, జి ట్ట జగన్, తుప్పరి మల్లేష్, రత్నాల వేణు,లి మేకమల్ల మల్లయ్య, పల్లెటి కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

## ప్రచారంలో పాల్గొన్న రాజగోపాల్‌రెడ్డి సతీమణి కోమటిరెడ్డి లక్ష్మి



**మునుగోడు నవంబర్ 16 (మనం న్యూస్):** మునుగోడు మండలం లోని పలు గ్రామాలలో కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సతీమణి కోమటిరెడ్డి లక్ష్మి గురువారం రోజున చల్మెడ, కొంపల్లి, చికటిమమిడి, కమ్మగూడెం, గ్రామాలలో ప్రచారం చేశారు. మునుగోడు నియోజకవర్గ కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థిగా కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డినీ గెలిపించాలంటూ ఇంటింటా వాడ వాడ తిరుగుతూ ఎన్నికల ప్రచార నిర్వహించారు. ప్రచారానికి వెళ్లిన కోమటిరెడ్డి లక్ష్మి రాజగోపాల్ రెడ్డికి మహిళలు, కార్యకర్తలు, మంగళ హారతులతో గణ స్వాగతం పలికారు. గ్రామస్తులకు కాంగ్రెస్ పార్టీ ఈసారి ప్రజల సంక్షేమం కోసం ప్రవేశపెట్టిన 6 గ్యారెంటీ పథకాలను వివరించారు. కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి లాంటి మంచి మనిషిని వదులుకోవద్దని మునుగోడు ప్రజలు కష్ట కాలంలో కరోనాకాలంలో ఉన్నప్పుడు సొంత డబ్బులు ఖర్చు పెట్టి ప్రజలను ఆదుకున్నారని గుర్తు చేశారు. ప్రజలు ఆశీర్వదించి గెలిపిస్తే నియోజకవర్గ ఇంకా అభివృద్ధి జరుగుతుందని అని అన్నారు. చేయి గుర్తు పై ఓటేసి భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో. జడ్పిటిసి నారబోయిన స్వరూప రాణి, వైస్ ఎంపీపీ అనంత వీణ లింగస్వామి, కోమటిరెడ్డి తరన్య, చాపల శీను, ఎండి రఫీక్, జింగిలీ నాగరాజు, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ ఆరు గ్యారెంటీలను అమలు చేస్తాం

### – ఉత్తమ్ పద్మావతి



**కోదాడ, నవంబర్ 16(మనం న్యూస్):** కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు సోనియా గాంధీ తొక్క కూడా సభలో ప్రవేశపెట్టిన 6 గ్యారంటీలను తెలంగాణ రాష్ట్రంలో అమలు చేస్తామని కోదాడ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి ఉత్తమ్ పద్మావతి రెడ్డి అన్నారు. గురువారం పట్టణంలోని మార్నింగ్ వాకింగ్ ప్రచార కార్యక్రమాన్ని ఎమ్మెల్యే అభ్యర్థి పద్మావతి రెడ్డి నిర్వహించారు. అనంతరం ఆర్కె టీ స్టాల్ లో ఛాయ్ తాగి బాయ్స్ హై స్కూల్లో వాకింగ్ నిర్వహిస్తున్న వారితో ప్రచారం నిర్వహించారు.అనంతగిరి మండల పరిధిలో అమీనాబాద్,బొజ్జ గూడెం తండ గ్రామాలలో ఎన్నికల ప్రచారం నిర్వహించిన కోదాడ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి ఉత్తమ్ పద్మావతి.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలో రాబోతుందని అన్నారు. కోదాడలో ఎన్నడూ లేని విధంగా యువత పక్కదారి పట్టటానికి అధికార పార్టీ నాయకులే కారణమని అన్నారు.కోదాడ నియోజకవర్గం లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి అయిన నాకు చెయ్యి గుర్తు పై ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని అన్నారు.కాంగ్రెస్ పార్టీకి ఆకర్షితులై పార్టీలో చేరుతున్న ప్రజలు యువకులు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఆరు గ్యారెంటీ స్కీం పథకాల వల్ల కాంగ్రెస్ పార్టీకి మెజార్టీ సీట్లు లభిస్తాయి:ఎంపి ఉత్తమ్ కుమార్‌రెడ్డి



**కోదాడ,నవంబర్ 16(మనం న్యూస్)** కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు సోనియా గాంధీ తుక్కగుడ సభలో ప్రకటించిన మేనిఫెస్టోలో 6 గ్యారంటీ స్కీముల పథకం వలన కాంగ్రెస్ పార్టీ అత్యధిక స్థానాలు గెలుచుకొని తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వం ఏర్పాటు చేయబోతు ందని నల్గొండ పార్లమెంట్ సభ్యులు ఎన్ ఉత్తంకుమార్‌రెడ్డి అన్నారు.కోదాడలో కాంగ్రెస్ పార్టీ ప్రచార కమిటీ రాష్ట్ర కోఆర్డినే టర్ కెవిఎల్ఎన్ ప్రసాద్ 3500 ఆరు గ్యారంటీల పోస్టర్స్ ముద్రించి ఎంపీ ఉత్తమ్ కుమార్‌రెడ్డి చేతుల మీదగా ఆవిష్కరించి నారు. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతు కోదాడ, హుజూర్ నగర్ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ గెలుపుకై కృషి చేస్తున్న కెవిఎల్ఎన్ ప్రసాద్ కు నా అభినందనలు అని అన్నారు. కాంగ్రెస్ పార్టీ గెలుపు కేవిఎల్ఎన్ చేస్తున్న కార్యక్రమాలను ఎన్నటికీ మర్చిపో మని ఆయన కాంగ్రెస్ పార్టీలో కేవిఎల్ఎన్ సముచిత స్థానం కల్పిస్తామని అన్నారు.ఈ కార్యక్రమంలో టిపిసిసి ప్రచార కమిటీ రాష్ట్ర కోఆర్డినేటర్ కెవిఎల్ఎన్ ప్రసాద్,బీసీ సంఘం నాయకుడు బాలేబోయిన శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రతిపక్షాల మాటలు నీటి మూటలే

## – బీఆర్ఎస్ తోనే భువనగిరి అభివృద్ధి సాధ్యం ..
## – ఎమ్మెల్యే అభ్యర్థి పైళ్ల శేఖర్ రెడ్డి.

**బీబీనగర్: నవంబర్16, (మనం న్యూస్):** అధికార దాహం కోసం ప్రతిపక్ష పార్టీలు అబద్ధపు హామీలన్నీ ఇస్తున్నాయని, వారి మాటలు నీటి మూటలుగానే మిగిలిపోతాయని, కేవలం బీఆర్ఎస్ పార్టీతోనే నిజమైన అభివృద్ధి సాధ్యమవుతుందని భువనగిరి నియోజకవర్గ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి పైళ్ల శేఖర్ రెడ్డి అన్నారు. గురువారం మండలంలోని రాయరావుపేట, జియాపల్లి, జమీలాపేట్, నెమరగోముల, జియాపల్లి తండా, మీదితండా గ్రామాలలో ఆయన ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. భువనగిరి నియోజకవర్గ అభివృద్ధి కోసం అహర్నిశలు కృషి చేశానని గుర్తు చేశారు. మరోసారి అవకాశం ఇస్తే సీఎం కేసీఆర్



సారథ్యంలో మరింత అభివృద్ధి చేసుకోవచ్చని తెలిపారు. పోరాడి సాధించుకున్న రాష్ట్రాన్ని సీఎం కేసీఆర్ అన్నిరంగాల్లో ముందుకు తీసు కెళ్తున్నారని, కాంగ్రెస్ హయాంలో ఎరువులు, విత్తనాల కోసం రైతులు చెప్పులు క్యూలో పెట్టే దుస్థితి ఉండేదని గుర్తు చేశారు. కానీ, నేడు బీఆర్ఎస్ రైతులకు రైతుబంధు, రైతుబీమా, రుణమాఫీ అందజేస్తూ అన్ని విధాలా ఆదుకుంటుందన్నారు. ప్రతిపక్షాలు దుష్ప్రచారం చేస్తున్నాయని, వారి మాటలు నమ్మితే అభివృద్ధి కుంటుపడుతున్నదన్నారు. నాయకులు, కార్యకర్తలు ఇంటింటికీ ప్రభుత్వం చేసిన అభివృద్ధి, సంక్షేమ పథకాలను వివరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ యర్కల సుధాకర్ గౌడ్, జడ్పీటీసీ గోలి ప్రణీతాపింగల్ రెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ మెట్టు శ్రీనివాస్ రెడ్డి, రైతు బంధు సమితి మండల కోఆర్డినేటర్ బొక్క జైపాల్ రెడ్డి, బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు రాచమల్ల శ్రీనివాసులు, ప్రధానకార్యదర్శి చింతల సుదర్శన్ రెడ్డి, పార్టీ సీనియర్ నాయకులు గాదె నరేందర్ రెడ్డి, ఆకుల ప్రభాకర్, మన్నె బాలరాజ్, సర్పంచులు బొర్ర సంతోషారమేష్, కొమ్మిడి ప్రేమలత సుభాష్ రెడ్డి, ఆముదాల సుమతి, ఓరుగంటి కుమార్, జయమ్మ వెంకటేష్, ఎంపీటీసీలు బీమ్లానాయక్, ఎరుకల విజయలక్ష్మి పాండురంగం గౌడ్, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

**రాయరావుపేటలో పైళ్లకు ఘన స్వాగతం పలికిన మహిళలు..**

ప్రచారంలో భాగంగా రాయరావుపేటకు చేరుకున్న ఎమ్మెల్యే అభ్యర్థి పైళ్ల శేఖర్ రెడ్డికి సర్పంచ్ బొర్ర సంతోషారమేష్ ఆధ్వర్యంలో మహిళలు బతుకమ్మ, కొలాట ఆటా పాటలతో ఘన స్వాగతం పలికారు. పోతరాజుల విన్యాసం అందరినీ ఆకట్టుకుంది.

# పెద్దఅడిశర్లపల్లి బహుజన సమాజ్ పార్టీ మండల అధ్యక్షునిగా దర్మాపురం నగేష్ ఎన్నిక



**పెద్దఅడిశర్లపల్లి నవంబర్16(మనంన్యూస్)** దేవరకొండ ఎమ్మెల్యే అభ్యర్థి శ్రీ Dr.వెంకటేష్ చౌహాన్ నాయకత్వంలో దర్మాపురం నగేష్(ధర్మ తేజ) మండల అధ్యక్షులుగా ఎన్నికయ్యారు.రాజారావు,మాట్లాడుతూ ధర్మపురం ధర్మ తేజ చాలా బలమైన లీడరని ఆయన జై భీమ్ యూత్ ఇండియా లోఎన్నో ఉద్యమాలు చేశారని ఇలాంటి నాయకులు పి.ఏ.పల్లి మండలానికి ఎంతో అవసరమని తెలియజేశారు.నగేశ్ మాట్లాడుతూ పీ.ఏ.పల్లి మండలంలో బీఎస్పీ పార్టీ ఎప్పటినుండో ఉందని కార్యకర్తలలో చైతన్యం లేక అనేకులు వివిధ పార్టీలలో చేరారని ఇప్పుడు ఆ కార్యకర్తలు అందరూ బిఎస్పి పార్టీలోకి చేరుతారని ఆయన అన్నారు. పి.ఏ.పల్లి మండలంలో వివిధ గ్రామాలలోని కార్యకర్తలు, నాయకులు,అందరు బి ఎస్పి పార్టీకి మద్దతుగా ఉంటారని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో దేవరకొండ నియోజకవర్గ అధ్యక్షులు బి.సి.బిడ్డ అయిన ఆంజనేయులు యాదవ్,వివిధ మండలాల అధ్యక్షులు బాలకృష్ణ, మహిళ కన్వీనర్ లత,మరియు సహాని, పి.ఏ.పల్లి మండల సెక్రెటరీ శివ, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

# వేముల వీరేశం గెలుపు కొరకు ఇంటింటా ప్రచారం: కోమటిరెడ్డి చిన్న వెంకట్‌రెడ్డి



**చిట్యాల, నవంబర్ 16(మనం న్యూస్):** నకిరేకల్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి వేముల వీరేశం గెలుపు కొరకు చిట్యాల మున్సిపాలిటీ పరిధిలోని 6 వ వార్డ్ వెంకటాపురంలో ఇంటింటికి ప్రచారం చేస్తూ కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన 6 గ్యారెంటీలను మహిళలకు వివరిస్తూ , చేతి గుర్తుకు ఓటు వేయాలని ప్రచారం నిర్వహించిన మున్సిపల్ చైర్మన్ కోమటిరెడ్డి చిన్న వెంకటరెడ్డి ఈ కార్యక్రమంలో జడల చిన్న మల్లయ్య, చేపూరి యాదయ్య, జిట్టా చంద్రకాంత్, జేరిపోతుల సత్యనారాయణ,సాగర్ల గోవర్దన్, కాకులారపు బొర్రారెడ్డి ,కుమిడాల నర్సిరెడ్డి, ఎల్ల మల్లేష్, పాల శివ,నారబోయిన శ్రీశైలం, నారబోయిన కుమార్,నారబోయినసత్యనారాయణ, బొమ్మగోని విశ్వనాథం, బొమ్మగోని సత్యనారాయణ, బొమ్మగోని విష్ణు, చింతపల్లి సాయి, కట్ట నవీన్, చిర్రబోయిన సత్తయ్య, చిర్రబోయిన మల్లేష్,అవిశెట్టి క్రిష్ణ,అవిశెట్టి శ్రీశైలం,దోనూరి హరి కుమార్ రెడ్డి, గుమ్మి క్రిష్ణ రెడ్డి, మెండే సత్యనారాయణ, చిర్రబోయిన సత్యనారాయణ పాల్గొన్నారు.

# జననేత బొల్లం మల్లన్నకు బ్రహ్మారథం పట్టిన గ్రామల ప్రజలు

## – నిత్యం ప్రజలకు అందుబాటులో ఉండే ఎమ్మెల్యే కావాలనా
## – వ్యాపారాల కోసం రాజకీయాలను వాడుకునే నాయకులు కావాలనా:ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్



**కోదాడ,నవంబర్ 16(మనం న్యూస్)** మోతె మండలంలోని బోడబండ్ల గూడెం,అన్నారిగూడెం,ఉర్లుగొండ,రాందాస్ తండా, కరక్కాయల గూడెం, విభలాపురం, మామిళ్లగూడెం, కొత్తగూడెం, తుమ్మలపల్లి,హుస్సేనాబాద్,మోతే గ్రామాలలో ఎన్నికల ప్రచారం నిర్వహించిన బిఆర్ఎస్ పార్టీ కోదాడ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి బొల్లం మల్లయ్య యాదవ్.ఈ సందర్భంగా ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ మాట్లాడుతూ.... బీఆర్ఎస్ హయాంలోనే కోదాడ నియోజకవర్గం అన్ని రంగాల్లో అభివృద్ధి జరిగిందని అన్నారు.ప్రతి గ్రామానికి సురక్షితమైన తాగునీరు అందించిన ఘనత సీఎం కేసీఆర్‌దే అని పేర్కొన్నారు.గత పాలనలో ప్రజలు తాగునీటి కోసం ఖాళీ బిందెలతో రోడ్లపైకు వచ్చేవారని గుర్తు చేశారు.రైతులకు పెట్టుబడి సాయం,మద్దతు దర,సకాలంలో ఎరువుల విత్తనాలు అందుబాటులో ఉంచడం ద్వారా రాష్ట్రంలో ప్రస్తుతం వ్యవసాయ పండుగలా మారిందని, ఇదంతా సీఎం కేసీఆర్ కృషి ఫలితమేనని చెప్పారు.రైతులకు 24 గంటల విద్యుత్ అందిస్తున్నది ఒక్క తెలంగాణలో మాత్రమే అని చెప్పారు.గ్రామాల అభివృద్ధి బీఆర్ఎస్‌తోనే సాధ్యం అవుతుందని పేర్కొన్నారు.పని చేసే ప్రభుత్వానికి ప్రజలు అండగా ఉండి కారుగుర్తుకు ఓటు వేసి గెలిపించాలని ఆయన కోరారు. నవంబర్ 30న జరిగే అసెంబ్లీ ఎన్నికల్లో బిఆర్ఎస్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న నన్ను ఆశీర్వదించి,కారు గుర్తుకి మీ అమూల్యమైన ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని అన్నారు. ఈ ప్ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు,గ్రామ శాఖ అధ్యక్షులు,ఎంపీటీసీలు,సర్పంచులు నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధిని చూసి ఓటు వేసి ఆశీర్వదించండి:ఎమ్మెల్యే భాస్కరరావు



**వేములపల్లి నవంబర్ 16( మనం న్యూస్):** బిఆర్ఎస్ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి పనులను చూసి ప్రతి ఒక్కరు ఓటు వేసి గెలిపించాలని ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర రావు అన్నారు. ఎన్నికల ప్రచార కార్యక్రమంలో భాగంగాగురువారం మండలంలోని అన్నపరెడ్డిగూడెం, వేములపల్లి,తిమ్మారెడ్డి గూడెం, బుగ్గ బాయ్ గూడెం, శెట్టిపాలెం గ్రామంలో ఆయన పాల్గొని మాట్లాడారు. గత పాలకుల కాలంలో తెలంగాణలోని ప్రతి పల్లె అభివృద్ధికి నోచుకోకుండా వెనుకబాటుకు గురైందని ఆయన అన్నారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత సీఎం కేసీఆర్ నేతృత్వంలో తెలంగాణలోని ప్రతి గ్రామం ఆదర్శవంతంగా గడపగడపకు సంక్షేమ ఫలాలు అందాయన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వ ఏర్పాటుకు కృషి చేసినట్లయితే ప్రతి పల్లె దేశంలోనే ఆదర్శవంతంగా నిలుస్తాయన్నారు. కార్యక్రమంలోజడ్పిటిసి ఇరుగు మంగమ్మ, సర్పంచులు చిర్ర మల్ల యాదవ్, బత్తుల ధనమ్మ, దేశి రెడ్డి లక్ష్మి, అని రెడ్డి నాగలక్ష్మి, మజ్జిగ పద్మ, మండల అధ్యక్షుడు నామిరెడ్డి కరుణాకర్ రెడ్డి, నామిరెడ్డి యాదగిరి రెడ్డి, నాగవల్లి శంకర్, గౌరు శ్రీను, పుట్ట గురువయ్య, జవ్వాజి వెంకటేశ్వర్లు, చల్లఆంజనేయులు,జాన్సన్, జడ మట్టయ్య, పుట్టల సందీప్, పౌల్, సైదులు, పాల్వాయి శంకర్, ఇరుగు వెంకటయ్య, కట్ట మల్లేష్ గౌడ్, అని రెడ్డి శ్రీనివాస్ రెడ్డితదితరులు పాల్గొన్నారు.

# చిరుమర్తి లింగయ్య ను భారీ మెజారిటీతో గెలిపించాలి

## – తెలంగాణ మలి దశ ఉద్యమ నాయకుడు కూనూరు సంజయ్ దాస్ గౌడ్



**చిట్యాల, నవంబర్ 16(మనం న్యూస్ ):** నకిరేకల్ నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో ముందుకు నడిపిస్తున్న బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి చిరుమర్తి లింగయ్య భారీ మెజార్టీతో గెలిపించాలని తెలంగాణ మలి దశ ఉద్యమ నాయకుడు బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర సీనియర్ నాయకుడు కూనూరు సంజయ్ దాస్ గౌడ్ కోరారు. మున్సిపల్ పట్టణ కేంద్రంలో మూడో వార్డు, పదవ వార్డు , పన్నెండో వార్డు ఎన్నిక ప్రచారం లో పాల్గొన్న సందర్భంగా సంజయ్ దాస్ మాట్లాడుతూ నకిరేకల్ నియోజకవర్గాన్ని ముఖ్య మంత్రి కేసీఆర్, మంత్రులు కేటీఆర్, గుంటకండ్ల జగదీశ్ రెడ్డి నాయకత్వంలో సహకారం తో అన్ని రంగాల్లో బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి చీరుమర్తి లింగయ్య అభివృద్ధి చేశారని, మూడో సారి ఓట్లు వేసి ప్రజలు ఆశీర్వదించి గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. చిట్యాల మున్సిపాలిటీ లో అత్యాధునిక పద్ధతిలో వైకుంఠధామం, పలు వార్డుల్లో సిసి రోడ్లు, ప్రజల సౌకర్యార్థం కూరగాయల మార్కెట్ నూతన భవనాలు రూపుదిద్దుకుంటున్నాయి అన్నారు. మళ్లీ చిరుమర్తి లింగయ్య గెలిస్తే చిట్యాల మున్సిపాలిటీ మరింత అభివృద్ధి చెందుతుందని అందరు ప్రజలందరూ ఓట్లు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో వైస్ చైర్మన్ మెండే సైదులు యాదవ్, అర్థం వెంకట్ రెడ్డి, తెలంగాణ ఉద్యమకారులు జోగు అశోక్, కొల్లోజు శ్రీనివాస్, ఏనుగు నర్సిరెడ్డి, కూనూరు శంకర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# తీదేడులో BRS పార్టీకి భారీ షాక్



**చింతపల్లి నవంబర్ 16(మనం న్యూస్):** చింతపల్లి మండలం తీదేడు గ్రామంలో గంటెల హన్మంత్‌తో పాటు పలువురు 2వ వార్డు మెంబర్ చింతకుంట్ల మమత రాకేష్ ఆధ్వర్యంలో బీఆర్ఎస్ పార్టీని వీడి కాంగ్రెస్ పార్టీ లో సర్పంచ్ జితేందర్ రెడ్డి సమక్షంలో శుక్రవారం చేరారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ....... తీదేడు గ్రామానికి ఈ 10ఏళ్లలో బీఆర్ఎస్ ప్రభుత్వం ఎం చేయలేదని, కాంగ్రెస్ హయాంలోనే గ్రామం అభివృద్ధి జరిగిందన్నారు ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దాసరి శ్రీనివాస్ యాదవ్, చింతకుంట్ల రాకేష్ మమత,పల్లెటి నర్సింహా, కటపాక శ్రీను,వెంకన్న,రాములు లక్ష్మయ్య,శివ, అంజయ్య,కోటయ్యవంశీ తదితరులు పాల్గొన్నారు.

## పని చేసే చోట మహిళలపై లైంగిక వేధింపుల నిరోధక చట్టం 2013



**హలియానవంబర్ 16(మనం న్యూస్)** ఈరోజు మహిళా అభివృద్ధి శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఇంటర్నల్ కంప్లైంట్ కమిటీలు ఏర్పాటు చేయాలని పనిచేసే చోట మహిళలపై లైంగిక వేధింపుల నిరోధక చట్టం-2013, పై వివిధ శాఖల మండల ఆఫీసులలో అవగాహన కల్పించడం జరిగింది, ఈ చట్టం ద్వారా ప్రభుత్వ ప్రైవేటు ఆఫీసుల పరిధిలోని అన్ని కార్యాలయాలలో పరిశ్రమలు కంపెనీలలో ఈ చట్టం వర్తింప చేసి పనిచేసే మహిళలకు రక్షణ కల్పించాలి ఈ చట్టం ద్వారా 10 మంది కంటే ఎక్కువ మంది పనిచేస్తున్న ప్రతిచోట ఇంటర్నల్ కంప్లైంట్ కమిటీలు ఏర్పాటు చేసి తద్వారా అక్కడ పనిచేస్తున్న ఉద్యోగులందరికీ చట్టం పట్ల అవగాహన కల్పించాలి, మహిళా ఉద్యోగులు రక్షణతో పని చేసే వాతావరణాన్ని కల్పించాల్సిన బాధ్యత యజమానిది అని తెలిపారు ఈ కార్యక్రమంలో హాలియాలోని ఎంఈఓ ఆఫీస్ ఎంపీడీవో ఎంఆర్ఓ మున్సిపల్ మండల సమాఖ్య ఆఫీసులలో అవగాహన కల్పించడం జరిగింది MPUPS స్కూల్లో కిశోర బాలికల బాలురకు చట్టాలపై హెల్ప్ లైన్ నెంబర్ 181,100,1098,ల పై అవగాహన కల్పించడం జరిగినది, కార్యక్రమంలో పాల్గొన్నవారు సిడిపిఓ పద్మావతి గారు సూపర్వైజర్ రమాదేవి %ణఎజుఔ% సునీత గారు సఖి నాగమణి గారు పాల్గొనడం జరిగినది

## బీఆర్ఎస్ పార్టీతోనే భరోసా

### - ఎమ్మెల్యే సైదిరెడ్డి ని గెలిపించాలని ఇంటింటి ప్రచారం



**హుజూర్ నగర్, నవంబర్16, మనంన్యూస్:** బీఆర్ఎస్ ప్రభుత్వం అందించిన సంక్షేమ పథకాలు ప్రతి ఇంటికి శ్రీరామ రక్ష అని ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డిని గెలిపించాలని కోరుతూ పట్టణంలో గురు వారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. 6,7, 10వ వార్డులో ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి సతీమణి శానంపూడి రజిత , వార్డు కౌన్సిలర్ గుండా ఫణికుమారి రామిరెడ్డి, పట్టణ బీఆర్ఎస్ అధ్యక్షులు చిట్యాల అమర్ నాథ్ రెడ్డి, వార్డు సభ్యులతో కలిసి ప్రచారం నిర్వహించారు. హుజూర్ నగర్ పట్టణంలోని ప్రతి వార్డులో అన్ని మౌలిక వసతులు కల్పించి అభివృద్ధి చేశారని నియోజకవర్గం అన్ని రంగాలలో అభివృద్ధి చెందాలంటే మళ్ళీ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి శానంపూడి సైదిరెడ్డిని గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు అట్లూరి మంజూల హరిబాబు, ములకలపల్లి రాంగోపి, కుంట ఉపేంద్ర సైదులు, ముఖ్య బీఆర్ఎస్ నాయకులు, బూత్ ఇంచార్జులు పాల్గొన్నారు.

## చిట్యాలలో చిరుమర్తి లింగయ్య తనయుడి ప్రచారం



**చిట్యాల, నవంబర్ 16(మనం న్యూస్ ):** నకిరేకల్ నియోజక వర్గం ఎమ్మెల్యే బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి చిరుమర్తి లింగయ్య విజయం తనయుడు, చిరుమర్తి చేయూత ఫౌండేషన్ చైర్మన్ చిరుమర్తి మనోజ్ చిట్యాల మున్సిపాలిటీ పదో వార్డులో యువతతో కలిసి గురువారం ఇంటింటికి ప్రచారం నిర్వహించారు. బిఆర్ఎస్ గెలవడం వల్ల సంక్షేమ కార్యక్రమాలు నిరంతరం కొనసాగుతా యని వివరించారు. మంత్రులు జగదీష్ రెడ్డి, కేటీఆర్ సహకారంతో చిట్యాల మున్సిపాలిటీ అభివృద్ధికి అధిక నిధులు తీసుకువచ్చి తన తండ్రి చిరుమర్తి లింగయ్య ఆదర్శంగా తీర్చిదిద్దుతున్నారని తెలియచెప్పారు. ఆయనతోపాటు ప్రచారంలో నాయకుడు సిల్వేరు శేఖర్, గ్రంధాలయ చైర్మన్ దాసరి నరసింహ, పట్టణ కోశాధికారి జయారపు శివ ప్రసాద్, గండమల్ల శంకర్, సుంచు సైదులు, ఇతర కార్యకర్తలు పాల్గొన్నారు.

# రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తుంది

-కాంగ్రెస్ పార్టీ తోనే సామాజిక న్యాయం సాధ్యం.
-ఉచిత కరెంటు ప్రవేశపెట్టిన ఘనత కాంగ్రెస్ పార్టీదే.
-అధికారంలోకి రాగానే రెండు లక్షల ఉద్యోగాలను భర్తీ చేస్తాం.
తెదేపా శ్రేణులు అండగా నిలవాలి:నల్గొండ ఎంపీ ఉత్తమ్ కుమార్ రెడ్డి



**కోదాడ,నవంబర్ 16(మనం న్యూస్)** రాష్ట్రంలో జరగనున్న శాసనసభ ఎన్నికల్లో మెజారిటీ స్థానాల్లో కాంగ్రెస్ పార్టీ విజయం సాధించి అధికారంలోకి వస్తుందని నల్గొండ ఎంపీ ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు.గురువారం తమ్మరలో గల సీతారామ ఫంక్షన్ హాల్ లో తెలుగుదేశం పార్టీ ఆర్గనైజింగ్ సెక్రటరీ ముత్తినేని సైదేశ్వరరావు ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఆత్మీయ సమావేశంలో వారు ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ రైతులకు ఉచిత విద్యుత్ ను ప్రవేశపెట్టిన ఘనత కాంగ్రెస్ పార్టీదే అన్నారు.రానున్న కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వంలో రాష్ట్రంలో రెండు లక్షల పైగా ఖాళీగా ఉన్న ప్రభుత్వ ఉద్యోగాలను భర్తీ చేస్తామన్నారు.కాంగ్రెస్ పార్టీ తోనే సామాజిక న్యాయం సాధ్యమవుతుందన్నారు. అధికారంలోకి వచ్చిన 100 రోజుల్లోనే ఆరు గ్యారెంటీ పథకాలను తప్పక అమలు చేస్తామన్నారు. కోదాడ, హుజూర్ నగర్ రెండు నియోజకవర్గాల్లో తెదేపా శ్రేణులు అండగా నిలిచి ఆశీర్వదించాలన్నారు.స్థానిక సంస్థల్లో తెదేపా నాయకులకు తగిన గుర్తింపు ఇవ్వడంతో పాటు తెదేపా కార్యకర్తలకు అన్నివేళలా అండగా ఉంటామన్నారు.ఈ సమావేశంలో మాజీ ఎమ్మెల్యే వేనేపల్లి చందర్ రావు,కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ఉత్తమ్ పద్మావతి రెడ్డి,మాజీ రాష్ట్ర కార్యదర్శి సంబారి సూర్యం, గుల్లపల్లి సురేష్,బయ్య నారాయణ, ముత్తవరపు పాండురంగారావు,ఎర్నేని వెంకటరత్నం (బాబు),తొండాపు సతీష్,ఈదుల కృష్ణయ్య,ఉప్పుగండ్ల సరోజ,హనుమంతరావు తదితరులు పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన మోహన్ నాయక్



**నాగార్జునసాగర్ నవంబర్ 16 మనం న్యూస్** నాగార్జునసాగర్ నందికొండ మున్సిపాలిటీ హీల్ కాలనీ లోని రెడ్డి ఫంక్షన్ హాల్ నందు మూడో వార్డు వాస్తవ్యులు సాపవత్ రామాంజనేయులు అలివేలు మంగమ్మ దంపతుల కుమారుడు(నవవధూవరులు) సాపవత్ అనురాగ్ నాయక్ యశోద ల వివాహ మహెూత్సవం లో హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన ఆల్ ఇండియా బంజారా సేవా సంఘం సాగర్ పట్టణ అధ్యక్షుడు రమావత్ మోహన్ఈ వివాహ మహెూత్సవంలో వీరి వెంట నందికొండ మున్సిపాలిటీ కౌన్సిలర్లు హీరేకార్ రమేష్ జి,రమావత్ మంగతా నాయక్,నకిరేకంటి సైదులు,కోదండ,వీరయ్య,అరుణ్ కుమార్,పిట్ట సైదులు,శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు

## కాంగ్రెస్ పార్టీలోకి కొనసాగుతున్న వలసల పర్వం



**నకిరేకల్,నవంబర్ 16,(మనం న్యూస్):** నకిరేకల్ మండలం నర్సింహపురం గ్రామ సర్పంచ్ మాలె పవన్ రెడ్డి, వార్డు సభ్యులు ఆరల మారయ్య, శ్రావణ్, సంపత్, ఉపేందర్, గ్రామ శాఖ అధ్యక్షులు మద్దిరెడ్డి సాయిరాం రెడ్డి, పిఏసిఎస్ మాజీ డైరెక్టర్ బాబు రెడ్డి సీనియర్ నాయకులు మల్లిఖార్జున్, సైదులు, అశోక్, జానయ్య, బషీర్, నాగరాజు, నరేష్ రెడ్డి, శంకర్ రెడ్డి, నాగయ్య, అంజయ్య, కోటయ్య, ఉషయ్య, మహేష్, సురేష్ శ్రీకాంత్, గణేష్, సైదిరెడ్డి, సురేష్ రెడ్డి, బాలకృష్ణ, నాగరాజు, గణేష్, రవీందర్ రెడ్డి, వెంకన్న, చంద్రశేఖర్, కందకంటి సైదులు తదితరులు నకిరేకల్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి వేముల వీరేశం సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు.

## అభివృద్ధి సంక్షేమం కావాలంటే ఉత్తమ్‌ను గెలిపించాలి

### - వార్డులలో ఉత్తమ్ గెలుపుకై ఇంటింటి ప్రచారం





**హుజూర్నగర్, నవంబర్ 16, మనంన్యూస్:** హుజూర్ నగర్ పట్టణంలోని పలు వార్డులలో, బూత్ లో కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి ఎంపీ ఉత్తమకుమార్ రెడ్డి నీ భారీ మెజార్టీతో గెలిపించాలని కోరుతూ గురువా రం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్యనాయకులు, వార్డు ఇంఛార్జ్లు మాట్లాడుతూ... తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తుందని ఎన్నికల హామీలు 6గ్యారెంటీ పథకాలు 100శాతం అమలు చేస్తామన్నారు. ఉత్తమక్కు మార్రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించుకోవాలని కోరారు. 223 బూత్లో ఎండీ. అజీజ్ పాషా, 229బూత్లో కోలపూడి యోహాన్, 210వ బూత్లో పోతనబోయిన రామూర్తి, కౌన్సిలర్ అమరబోయిన సతీష్, యద్ద విజయ్,226 బూత్లో తేజావత్ రాజానాయక్, ఐల వెంకన్నగౌడ్, 10వ వార్డులో బాచిమంచి గిరిబాబుల ఆధ్వర్యంలో ప్రచారం నిర్వహిం చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు తన్నీరు మల్లిఖార్జున్, ఎంపీపీ గూడెపు శ్రీనివాస్, మున్సిపల్ చైర్మన్ గెల్లి అర్చనరవి, కౌన్సిలర్లు కోతి సంపత్ రెడ్డి, కస్తాల శ్రావన్ కుమార్, విజయలక్ష్మి వెంకటేశ్వర్లు, వీర్లపాటి గాయత్రిభాస్కర్, మదిర ప్రతాప్ రెడ్డి, దాస నాగేశ్వర్ రావు, బచ్చు రామారావు, మజీద్, చక్రాల సురేష్ ,నాగమణి ఎండి రఫీ బాబా, నాగేశ్వరావు, మోయిన్ కొమరయ్య ,సలీం బాబా తదితరులు పాల్గొన్నారు.

## డక్కన్ పరిశ్రమలో ఘనంగా స్వచ్ఛత పఖ్వాడ కార్యక్రమం



**పాలకీడు,నవంబర్16,మనంన్యూస్:** భారత ప్రభుత్వ గనుల మంత్రిత్వ శాఖ సూచనల మేరకు, సూర్యాపేట జిల్లా, పాలకవీడు మండలంలోని భవానిపురం, డెక్కన్ సిమెంట్స్ లిమిటెడ్ కర్మాగారం లో " స్వచ్ఛతా పఖ్వాడ కార్యక్రమం"ను ఘనంగా ప్రారంభించారు. పదిహేను రోజుల పాటు అనగా నవంబర్ 16 వ తేదీ నుండి నవంబర్ 30 వ తేదీ వరకు ఇట్టి కార్యక్రమం నిర్వహించబడుతు ందని సంస్థ మైన్స్ జనరల్ మేనేజర్ శ్రీ డి. కళ్యాణ చక్రవర్తి గారు తెలిపారు. ఈ సందర్భంగా పాఠశాలల్లో, హాస్పిటల్స్, పరిసర గ్రామాల్లో " బహిరంగ మల విసర్జన నిర్మూలన " గురించి నిర్వహించే అవగాహన కార్యక్రమాలతో పాటు పరిసరాల శుభ్రత గురించి కూడా విద్యార్థులలో మరింత అవ గాహన పెంపొందించటానికి వారికి వ్యాస రచన, వక్తృత్వ పోటీలు మరియు వీటితో పాటు పర్యావరణాన్ని రక్షించే ప్రక్రియలో భాగంగా మొక్కలు నాటే కార్యక్రమం కూడా నిర్వహిస్తామని సంస్థ వైస్ ప్రెసిడెంట్ శ్రీ యస్.శ్రీనివాస రాజు గారు, చీఫ్ జనరల్ మేనేజర్ శ్రీ యస్.నా మల్లేశ్వర రావ్ గార్లు తెలిపారు మరియు స్వచ్ఛతా పఖ్వాడ కార్యక్రమాన్ని పురస్కరించుకొని సంస్థ వివిధ శాఖల అధిపతులు, ఉద్యోగులు, కార్మికులు అందరు కలిసి పరిశుభ్రత కార్యక్రమంలో భాగంగా సంస్థ గ్యారేజ్ ను శుభ్రం చేశారు.

# కుంభం సమక్షంలో కాంగ్రెస్‌లో చేరిన బిఆర్ఎస్ నాయకులు

**వలిగొండ, నవంబర్ 16 (మనం న్యూస్):** వలిగొండ మండలంలోని రెడ్ల రేపాక గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు గుర్రం లక్ష్మారెడ్డి ఆయన సతీమణి గుర్రం సంయుక్త ఆధ్వర్యంలో గ్రామానికి చెందిన ఎంపీటీసీ నోముల మల్లేష్ యాదవ్, బిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు సిరికొండ జహంగీర్, మార్కెట్ డైరెక్టర్ కందుల శ్రీను, వార్డు సభ్యులు దేశబోయన బాలమ్మ, కొమురెల్లి శంకర్ రెడ్డి, గాడి పెల్లి సంతోష గ్రామానికి చెందిన మరో 300 మంది గురువారం భువనగిరి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి కుంభం అనిల్ కుమార్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఆయన పార్టీలో చేరిన వారందరికీ పార్టీ కండువా కప్పి సాగరముగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇంతమంది పార్టీలో చేరడం తనకు ఎంతో బలాన్ని ఇచ్చిందని అంతేగాక ఒక సీనియర్ నాయకుడు గుర్రం లక్ష్మారెడ్డి ఆయన సతీమణి సంయుక్త గత ఎన్నికల్లో జెడ్పిటిసిగా పోటీ చేసి కొద్ది తేడాతో ఓడిపోవడం



జరిగిందని ప్రజాబలమున్న వ్యక్తి ఇంతమందితో, పార్టీలో చేరడం తనకు ఎంతో సంతోషంగా ఉందని వీరందరి బలంతో తన గెలుపు ఖాయమని కూడా ఆయన స్పష్టం చేశారు. రాష్ట్రంలో వచ్చేది కాంగ్రెస్ ప్రభుత్వమని అన్ని వర్గాల ప్రజలు కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే పాల్గొంటున్నారని ఆయన స్పష్టం చేశారు. పేద ప్రజల అభివృద్ధి కోసం ఆరు గ్యారెంటీ పథకాలను సోనియాగాంధీ ప్రవేశపెట్టడం జరిగిందని ఈ పథకాలను అధికారంలోకి రాగానే అమలు చేస్తామని ఆయన అన్నారు.

నియోజకవర్గానికి ఎమ్మెల్యే శేఖర్ రెడ్డి చేసింది ఏమీ లేదని ఈ ఎన్నిక స్థానికుడికి, స్థానికేతరుడికి మధ్యన జరుగుతుందని ఎన్నికల్లో పైళ్ళ శేఖర్ రెడ్డికి తగిన గుణపాఠం చెప్పాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా పార్టీలో చేరిన ప్రతి ఒక్కరికి ఆయన పేరుపేరునా ధన్యవాదాలు తెలియజేశారు. ఈ సందర్భంగా గుర్రం లక్ష్మారెడ్డి మాట్లాడుతూ స్థానికుడైన అనిల్ కుమార్ రెడ్డిని ఈ అసెంబ్లీ ఎన్నికల్లో గెలిపించాలని సంయుక్తంగా గ్రామంలోని వందలాదిమంది కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగిందని ఆయన గెలుపు తథ్యమని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మహిళలు గ్రామ యువకులు ఎంపీపీ నూత రమేష్ మండల పార్టీ అధ్యక్షుడు పాశం సత్తిరెడ్డి పట్టణ అధ్యక్షుడు కంకల కిష్టయ్య నాయకులు తుమల యుగంధర్ రెడ్డి, కుంభ విద్యాసాగర్ రెడ్డి, కుంభం వెంకట్ పాపిరెడ్డి, చేగురి మల్లేశం, బద్దం సంజీవరెడ్డి, పల్సం సతీష్, బాతరాజు బాల నరసింహ, కాసుల వెంకన్న, కొండూరు సాయి భత్తిని సైదులు భత్తి ని సహదేవ్ తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీలో చేరిన బీఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షుడు



**నకిరేకల్, నవంబర్ 16,(మనం న్యూస్):** నకిరేకల్ మండలం నోముల గ్రామ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ఆలకుంట్ల సైదులు బీఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసి,నకిరేకల్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి వేముల వీరేశం సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు.

## పైలాన్ కాలనీ జెన్కొ బీ కాలనీలో వ్యక్తి ఆత్మహత్య



**నాగార్జునసాగర్ నవంబర్ 16 మనం న్యూస్:** పైలాన్ కాలనీకి చెందిన జెన్కొ బి కాలనీ లో బండి అరుణ భర్త వెంకట రాములు, వయస్సు:31 సం, అనే వివాహిత ఆత్మహత్య చేసుకుని మరణించడం జరిగింది అని ఈరోజు ఉదయం ఏడు గంటలకి సమాచారం రాగా వెళ్లి పరిశీలించి మృతురాలని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వాసుపత్రికి తరలించడం జరిగింది. మృతురాలి అమ్మ ఆయన దాసరి నరసమ్మ ఫిర్యాదు పై కేసు నమోదు చేసి విచారణ చేపట్టడం జరుగుతుంది.

## కూసుకుంట్ల గెలుపు కోరుతూ ఇంటింటి ప్రచారం



**చండూరు – నవంబర్ 16 (మనం న్యూస్ )** బిఆర్ఎస్ అభ్యర్థి కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి గెలుపు కోరుతూ గురువారం మున్సిపల్ కేంద్రంలోని ఆరో వార్డులో 206 బూతులో ప్రచారం ముమ్మరంగా నిర్వహించారు. ఈ సందర్భంగా 6వ వార్డు అధ్యక్షుడు పున్న సైదులు బీఆర్ఎస్ అందించే సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పథకాలు భేష్ గా ఉన్నాయన్నారు. మునుగోడు నియోజకవర్గం లో 10 నెలల కాలంలో కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి 571 కోట్ల నిధులు మంజూరు చేయించారన్నారు. ప్రస్తుతం నియోజకవర్గ అంతా అభివృద్ధిలో పరుగులు పెడుతుంది అన్నారు. త్వరగా పనులు పూర్తి కావాలంటే, అసంపూర్తిగా ఉన్న పనులు వెంటనే పూర్తి చేయాలంటే మరోసారి కారు గుర్తుకు ఓటు వేసి ఎమ్మెల్యేగా గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వలకాటి వెంకటేశం, ఏషాల వీరేశం, పున్న వెంకటేశం, కోన్ రెడ్డి శ్రీను, గంజి వేణు, గుర్రం రాము, గడ్డం రవి, తదితరులు పాల్గొన్నారు.

## అసత్య ప్రచారాలను మానుకోవాలి: చైర్మన్ బుర్ర వెంకటేశ్వర్లు

అనంతగిరి నవంబర్ 16 (మనం న్యూస్) అసత్య ప్రచారాలను మానుకోవాలని స్వార్థ రాజకీయాల కోసం కొందరు చేస్తున్న విషపూరిత ప్రచారాలు మానుకోవాలని, అసత్య ప్రచారాలను ప్రజలు నమ్మే స్థితిలో లేరని సొసైటీ చైర్మన్ బుర్ర వెంకటేశ్వర్లు అన్నారు.గురువారం మండల పరిధిలోని వాయిలసింగారం గ్రామంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ తమ గ్రామంలో బుధవారం జరిగిన కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ప్రచారంలో బిఆర్ఎస్ పార్టీ నుండి 600 మంది చేరినట్లు, వాయిలసింగారం గ్రామంలో బిఆర్ఎస్ ఖాళీ అయిందనీ వస్తున్న తప్పుడు ప్రచారాలను తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. గ్రామంలోని ఇద్దరు రాజకీయ లబ్ధి కోసం అలా ప్రచారం చేస్తూ శునాకానందం పొందుతున్నారని ఎద్దేవా చేశారు. గ్రామంలో బిఆర్ఎస్ పార్టీ బలంగా ఉన్నందునే స్థానిక కాంగ్రెస్ నాయకులు బ్రతిమాలిని మనిషికి 200 రూపాయల కూలి ఇస్తామని ప్రచారాలకు తీసుకువెళ్లారని అందులో భాగంగానే కండువాలు కప్పుకున్న వారికి కూడా డబ్బులు ఇస్తామని ప్రలోభాలు పెట్టి పార్టీ కండువాలు కప్పారని అన్నారు.మొత్తం ప్రచార కార్యక్రమంలో 200కు పైచిలుకు ప్రజలు హాజరు కాలేదని, అలాంటి సమావేశాలు 600 మంది పార్టీలో ఏ విధంగా మారారో



వాళ్ల విజ్ఞతకే వదిలేస్తున్నామని అన్నారు. గ్రామంలో ప్రజలు బి ఆర్ ఎస్ వెంటే ఉన్నారని,బి ఆర్ ఎస్ పార్టీ పటిష్టంగా ఉందని ప్రజల అభిమానంతో బిఆర్ ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి మల్లయ్య యాదవ్ కు గతం కంటే భారీ మెజారిటీనీ గ్రామంలో సాధిస్తామని అన్నారు.కెసిఆర్ నాయకత్వంతో మళ్లీ బి ఆర్ ఎస్ ప్రభుత్వమే వస్తుందన్న విషయాన్ని అందరూ గమనించాలన్నారు.ఎవరెన్ని జిమ్మిక్కులు చేసినా, అసత్య ప్రచారాలు చేసినా తప్పక మల్లయ్య యాదవ్ భారీ మెజరిటీతో విజయం సాధిస్తానని ధీమా వ్యక్తంచేశారు.ఈ సమావేశంలో పాల్గొన్న ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షుడు గుండ్లపల్లి వెంకటేశ్వరరావు, సింగిల్ విండో చైర్మన్ బుర్ర వెంకటేశ్వర్లు,మండల ప్రచార కార్యదర్శి కొల్లు సుబ్బారావు,బొడ్డుపల్లి ప్రవీణ్,కంటూ శ్రీకాంత్,బుర్ర సతీష్,బుర్ర గోపి,ఆకారపు కిరణ్,దేవులపల్లి నాగరాజు,గడేపల్లి సైదులు, బుర్ర సైదులు,బుర్ర నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## నకిరేకల్ లో ఇంటింటి ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించిన చిరుమర్తి లింగయ్య



**నకిరేకల్, నవంబర్ 16,(మనం న్యూస్):** నకిరేకల్ మున్సిపాలిటీలోని 17,18,19,20 వ వార్డులలో ఇంటింటి ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించిన బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి చిరుమర్తి లింగయ్య.ఈ సందర్భంగా మాట్లాడుతూ...తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ, అభివృద్ధి పథకాలే బీఆర్ఎస్ పార్టీని గెలిపిస్తాయని తెలిపారు.ప్రచారంలో పాల్గొన్న వారిలో షీప్ అండ్ గోట్ కార్పోరేషన్ చైర్మన్ దూదిమెట్ల బాలరాజు యాదవ్, బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు చెరుకు సుధాకర్, నలగాటి ప్రసన్న రాజ్, చెరుకు లక్ష్మి, స్థానిక నాయకులు, వార్డు ప్రజలు పాల్గొన్నారు.

## యాదగిరిగుట్టలో బిజెపి ఇంటింటి ప్రచారం



**యాదగిరిగుట్ట,నవంబర్ 16 (మనం న్యూస్)** ఆలేరు నియోజకవర్గంలో బిజెపి పార్టీ అభ్యర్థి పడాల శ్రీనివాస్ ను గెలిపించాలని కోరుతూ పడాల శ్రీనివాస్ సతీమణి పడాల విజయ యాదగిరిగుట్ట పట్టణ వీధుల్లో ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానికంగా ఉన్నటువంటి ఒక హెూటల్లో సమోసాలు చేస్తూ వినూత్నంగా ప్రచారం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రధాని నరేంద్ర మోడీ నాయకత్వంలో దేశం ఆర్థికంగా ఎదిగిందని తెలంగాణలో మౌలిక వసతుల కోసం ఎన్నో నిధులను కేటాయించడం జరిగిందని, పేద మధ్యతరగతి కుటుంబాల ఎదిగేట్లు చేయడమే మోదీ లక్ష్యమని అన్నారు. తెలంగాణలో కెసిఆర్ నిరంకుశ పాలన పోవాలని బిజెపి అధికారం మీకు వస్తే బీసీ ఏ ముఖ్యమంత్రి అవుతారని, ఎస్సీ వర్గీకరణ కోసం ప్రధాని మోదీ సానుకూలంగా స్పందించారని బీసీలు, ఎస్సీలు ఐక్యంగా ఓట్లు వేస్తే బిజెపి అధికారంలోకి రావడం ఖాయమని అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా మహిళా నాయకురాలు రాజమణి తాళ్ల ఉమా, రంగ రేఖ,బిజెపి నాయకులు బెళితే అశోక్ శ్రీనివాస్, కార్యకర్తలు పాల్గొన్నారు. పాల్గొన్నారు.

## శ్వాస ధ్యాస మొత్తం కెసిఆర్ గెలుపు వైపే – కౌన్సిలర్ నిమ్మల ఇందిరా



**నాగార్జునసాగర్ నవంబర్ 16 మనం న్యూస్:** తనని ఎన్ని రకాలుగా మానసికంగా వేధింపులకు గురి చేసిన పార్టీని వీడే ప్ర సక్తే లేదని చావైనా బ్రతుకైనా టిఆర్ఎస్ తోనే ఏడవ వార్డు కౌన్సిలర్ నిమ్మల ఇందిరా న్నారు గురువారం జరిగిన విలేకరుల సమావేశంలో మంగళవారం తనపై జరిగిన దాడిని ఉద్దేశించి మాట్లాడారు.

## పైళ్ల వనిత రెడ్డి ఇంటింటి ప్రచారం



**వలిగొండ, నవంబర్ 16 (మనం న్యూస్):** భువనగిరి నియోజకవర్గం టిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి పైళ్ల శేఖర్ రెడ్డి గెలుపు కోసం ఆయన సతీమణి పైళ్ల వనిత రెడ్డి గురువారం మండలంలోని సుంకిశాల, మొగిలి పాక, టేకుల సోమవారం గ్రామాల్లో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ భువనగిరి నియోజకవర్గం మరింత అభివృద్ధి చెందాలంటే పైళ్ల శేఖర్ రెడ్డి కారు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ చైర్మన్ పైళ్ల రాజవర్ధన్ రెడ్డి, బీఆర్ఎస్ జిల్లా నాయకుడు చెరుకు శివయ్య గౌడ్, సర్పంచ్ మొగిలి పాక నరసింహ, ముద్దసాని కిరణ్ కుమార్ రెడ్డి, పడమటి మమత తదితరులు పాల్గొన్నారు.

## పిఆర్ టియు తెలంగాణ జిల్లా కమిటీ ఎన్నిక

**– అధ్యక్ష ప్రధాన కార్యదర్శులుగా రామచంద్రారెడ్డి, భాస్కర్ గౌడ్ లు నియమాకం**



**నల్లగొండ ,నవంబర్ 16.( మనం న్యూస్)** పిఆర్ టియు తెలంగాణ నల్లగొండ జిల్లా నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులుగా మంకెన రామచంద్రారెడ్డి, బత్తిని భాస్కర్ గౌడ్ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ నెల 15 న జిల్లా కేంద్రంలో ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు కందిమల్ల కృష్ణారెడ్డి అధ్యక్షతన నిర్వహించిన జిల్లా సర్వ సభ్య సమావేశంలో నూతన కమిటీ ఎన్నుకున్నారు. గౌరవాధ్యక్షులుగా కందిమల్ల కృష్ణారెడ్డి,వర్కింగ్ ప్రెసిడెంట్ గా బాదం బిక్షపతి,ఆర్థిక కార్యదర్శిగా అద్దంకి సునీల్ కుమార్ లను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పిఆర్ టియు తెలంగాణ సంఘం ఉపాధ్యాయుల సమస్యల కోసం నిరంతరం పాటుపడుతుందని పేర్కొన్నారు. తమ ఎన్నికకు సహకరించిన రాష్ట్ర అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు చెన్నయ్య ,మారెడ్డి అంజిరెడ్డి , రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ సుంకరి బిక్షంగౌడ్ లకు కృతజ్ఞతలు తెలిపారు.

## గౌడ కులస్తుల సంక్షేమానికి కృషి చేసింది బిఆర్ఎస్ పార్టీనే..

**– జై గౌడ జాతీయ అధ్యక్షుడు వట్టి కోటి రామారావు**

**వలిగొండ, నవంబరు 16 (మనం న్యూస్):** గౌడ కులస్తుల సంక్షేమానికి కృషి చేసింది బిఆర్ఎస్ పార్టీనే అని జై గౌడ జాతీయ అధ్యక్షుడు వట్టి కోటి రామారావు అన్నారు. వలిగొండ మండలం కేంద్రంలోని సాయి గణేష్ ఫంక్షన్ హాల్ లో నిర్వహించిన విలేకర్ల సమావేశంలో మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వంలో మనం గౌడన్న లకు ఎలాంటి సంక్షేమ పథకాలు పెట్టలేదు మరియు కళ్ళు దుకాణాలు కూడా మూసి వేయించారని అన్నారు. తెలంగాణ ప్రభుత్వం వచ్చాక మనకు చెట్టుపై పన్ను తొలగించారు. కళ్ళు డిపోలు ప్రారంభించారు. ఎవరైనా చెట్టుపై నుండి కిందపడి చనిపోయిన ఎలా చనిపోయిన ఐదు లక్షల రూపాయలు ఇస్తున్నారు. అలాంటి ప్రభుత్వానికి మన గౌడ సోదరులు అండగా ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి మొగుళ్ల శ్రీనివాస్ గౌడ్, చెరుకు శివయ్య గౌడ్, ఎంపీటీసీ పల్సం రమేష్, మాద శంకర్ గౌడ్, పబ్బు స్వామి, పబ్బు వెంకటరమణ, కాటేపల్లి వెంకులు తదితరులు పాల్గొన్నారు.

## వేముల వీరేశం సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరిన రజక సంఘం నాయకులు.



**చిట్యాల, నవంబర్ 16(మనం న్యూస్ ):** చిట్యాల మండలం తాళ్ల వెల్లంల గ్రామం నుండి రజక సంఘం నాయకులు తాళ్ల వెళ్ళాంల గ్రామ సర్పంచ్ జనగాం రవీందర్ గౌడ్ ఆధ్వర్యంలో వేముల వీరేశం సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగింది. వేముల వీరేశం గెలుపు కొరకు రజక సోదరులం అందరం సహకరిస్తామని, వీరేశం గెలుపు కోసం కృషి చేస్తామని చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో చిట్యాల మండల కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గుడిపాటి లక్ష్మీనరసింహ, గ్రామ శాఖ అధ్యక్షుడు చికిలం మెట్ల సైదులు, గ్రామ ఏడవ వార్డు మెంబర్ కొమ్మనపల్లి యాదయ్య, పామునుగుల బుచ్చి రాములు, నకిరేకంటి నాగేష్, పాల్గొన్న రజక సంఘం నాయకులు కొమనపల్లి అంజయ్య, కొమ్మనపల్లి గోపాల్, కొమనపల్లి నరసింహ, కొమనపల్లి వెంకన్న, కొమనపల్లి ఆంజనేయులు, కొమ్మనపల్లి యాదయ్య, జిల్లపల్లి ఉషయ్య, జిల్లపల్లి స్వామి, కొమనపల్లి సత్తయ్య, అక్కెనపల్లి ఆనంద్, తదితరులు పాల్గొన్నారు.

## చింతల ఆధ్వర్యంలో బిఆర్ఎస్‌లోకి కొనసాగుతున్న చేరికల పర్వం

**- 500 మంది కార్యకర్తలతో బైక్ ర్యాలీ**

**భువనగిరి, నవంబర్ 16 (మనం న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా స్థానిక భువనగిరి పట్టణంలో గురువారం రోజున చెరువు కట్ట నుండి పాత బస్టాండ్ వరకు టిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు చింతల వెంకటేశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో 500 మంది కార్యకర్తలతో కలిసి బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బిఆర్ఎస్ పార్టీ తోనే రాష్ట్ర అభివృద్ధి సాధ్యమని, దేశంలోని ఎక్కడా లేని సంక్షేమ పథకాలు ఇక్కడ ఉన్నాయని అన్నారు. రాష్ట్రంలో రాబోయేది కెసిఆర్ ప్రభుత్వమేనని అన్నారు. హనుమాన్ వాడలోని 5,6 వార్డులలో నుండి వివిధ పార్టీల నుండి పెద్ద ఎత్తున యువకులను పార్టీ కండువా కప్పి చింతల వెంకటేశ్వర్ రెడ్డి ఆహ్వానించారు. రేపు జరగబోయే ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ భువనగిరి నియోజకవర్గ అభ్యర్థి పైల శేఖర్ రెడ్డి కారు గుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ఎనబోయిన ఆంజనేయులు, పట్టణ అధ్యక్షులు ఏవి కిరణ్,



రైతుబంధు సమన్వయ సమితి అధ్యక్షులు కొలుపులు అమరేందర్, గ్రంథాలయ చైర్మన్ జడల అమరేందర్ గౌడ్, మార్కెట్ కమిటీ చైర్మన్ ఎడ్ల రాజేందర్రెడ్డి, రచ్చ శ్రీనివాస్ రెడ్డి, కుతడి సురేష్, వాళ్లపూ విజయ్, ఎలిమినేట్ మహేందర్ రెడ్డి, గొర్ల అఖిల్, గొర్ల నాని తదితరులు పాల్గొన్నారు. అలాగే పట్టణంలోని 35వ వార్డ్ ఆర్బి నగర్ కి చెందిన 50 మంది యువకులు కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేసి భువనగిరి ఎమ్మెల్యే పైల శేఖర్ రెడ్డి సంక్షేమ పథకాలకు ఆకర్షితులై గురువారం బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు చింతల వెంకటేశ్వర్ రెడ్డి సమక్షంలో టిఆర్ఎస్ పార్టీలో చేరడం జరిగింది. ఈ



కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు ఏవి కిరణ్, ప్రధాన కార్యదర్శి రచ్చ శ్రీనివాస్ రెడ్డి, కుతాడి సురేష్, వల్లపు విజయ్, యువజన విభాగం పట్టణ అధ్యక్షుడు పెంట నితీష్, తదితరులు పాల్గొన్నారు. భువనగిరి ఎమ్మెల్యే పైల శేఖర్ రెడ్డి గెలుపే ధ్యేయంగా పనిచేస్తున్న బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు చింతల వెంకటేశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో ఐ ఎన్ టి యు సి సానిటరీ వేర్ అధ్యక్షులు ఎండి చాంద్ ఖాన్ కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేసి బీఆర్ఎస్ పార్టీ బోనగిరి ఎమ్మెల్యే అభ్యర్థి పైల శేఖర్ రెడ్డికి మద్దతుగా బీఆర్ఎస్ పార్టీలోకి మారడం జరిగింది. ఎమ్మెల్యే పైల శేఖర్ రెడ్డి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.

## ప్రచారంలో పాల్గొన్న బిజెపి నల్గొండ అభ్యర్థి మాదగాని శ్రీనివాస్ గౌడ్ సతీమణి విజయలక్ష్మి



**నల్గొండనవంబర్ 16( మనం న్యూస్ న్యూస్ )** నల్లగొండ పట్టణం 1వ వార్డు పానగల్ లో గడప గడపకు వెళ్లి బిజెపి కమలం పువ్వు గుర్తు పై ఓటు వేసి గెలిపించాలని అభ్యర్థించిన నల్లగొండ నియోజకవర్గం బిజెపి ఎమ్మెల్యే అభ్యర్థి మాదగాని శ్రీనివాస్ గౌడ్ సతీమణి మాదగాని విజయలక్ష్మి.ఈ కార్యక్రమంలో పానగల్ 1వ వార్డ్ ,156 వ బూత్ నాయకులు మహేష్ , సత్తయ్య ,అశోక్ ,మహిళా మోర్చా నాయకులూ కాశమ్మ ,అరుణ ,భవాని ,హైమ ,కవిత ,స్వాతి ,సరితా,శేఖర్ ,కోటి ,నవీన్ ,అనిల్ ,మోహన్ బిజెపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## కోమటిరెడ్డి గెలుపు కోసం తిప్పర్తిలో ప్రచారం

**– పాల్గొన్న డిసిసి అధికార ప్రతినిధి పాశం నరేష్ రెడ్డి**

**నల్గొండ నవంబర్ 16 (మనం న్యూస్):** కాంగ్రెస్ పార్టీ నల్గొండ నియోజకవర్గ అభ్యర్థి కోమటిరెడ్డి వెంకటరెడ్డిని గెలిపించాలని డిసిసి అధికార ప్రతినిధి పాశం నరేష్ రెడ్డి అన్నారు. కోమటిరెడ్డి వెంకటరెడ్డి గెలిపించాలని కోరుతూ గురువారం తిప్పర్తి మండల కేంద్రంలో ఆ పార్టీ ఆధ్వర్యంలో ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సోనియా గాంధీ ప్రకటించిన 6 గ్యారంటీ పథకాలను ఓటర్లకు వివరిస్తూ నల్లగొండ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి వెంకటరెడ్డి అత్యధిక మెజార్టీతో గెలిపించి, అదేవిధంగా తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకువచ్చి నియంత కెసిఆర్ కు తగిన గుణపాఠం నేర్పాలని కోరారు. వేలాది విద్యార్థుల బలిదానాలు గుర్తించిన సోనియాగాంధీ తెలంగాణ రాష్ట్రాన్ని ప్రసాదించారు. నీళ్లు, నిధులు, నియామకాల కోసం పోరాడి సాధించుకున్న తెలంగాణలో, ముఖ్యమంత్రి కేసీఆర్ పాలనతో అన్ని వర్గాలకు అన్యాయం జరిగింది. బంగారు తెలంగాణ అంటూ బూటకపు మాటలతో కేవలం కల్వకుంట్ల కుటుంబం మరియు అతని మంత్రులు, ఎమ్మెల్యే తొత్తుల కుటుంబాలు మాత్రమే బాగుపడ్డాయి.రానున్న ఎన్నికలలో



అసమర్థ, అవినీతి, అరాచక కెసిఆర్ పాలనకు చరమగీతం పాడి, కాంగ్రెస్ పార్టీ ని అధికారంలోకి తీసుకురావాలని కాంగ్రెస్ నాయకులు అన్నారు.విశ్వసనీయతకు మారు పేరు అయిన కాంగ్రెస్ పార్టీ మాత్రమే అన్ని వర్గాల ప్రజల సంక్షేమానికి కృషి చేస్తుందని పేర్కొన్నారు.తిప్పర్తి జడ్పిటిసి పాశం రామ్ రెడ్డి, తిప్పర్తి ఎంపీటీసీ పల్లె ఎల్లయ్య, , తిప్పర్తి మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు బద్దం సుధీర్, సర్పంచి రొట్టెల రమేష్, మాజీ సర్పంచ్ చింతకుంట్ల రవీందర్ రెడ్డి,మాజీ సర్పంచ్ జాకటి మోష, మాజీ ఎంపిటిసి కిన్నెర అంజయ్య, సీనియర్ నాయకులు ఆదిమూలం ప్రశాంత్, తండు సతీష్,ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు ఆదిమూలం సురేష్, వార్డు మెంబర్లు జాకటి భాస్కర్, బత్తుల సోమరాజు, వంగూరి గిరి, లవి శెట్టి లక్ష్మణ్, బాలు, గౌస్, నేదునూరి గోపి, బైరు జానయ్య, బద్దం సైదులు తదితరులు పాల్గొన్నారు.

# బీఎల్ఆర్ తన వార్డు సమస్యలే తీర్చలేదు..!

**– కాంగ్రెస్ అభ్యర్థిగా బరిలో నిలిచి, అభివృద్ధి ప్రధాత భాస్కరరావు పై అసత్య ప్రచారం చేస్తుండు..!**

**మిర్యాలగూడ నవంబర్ 16 (మనం న్యూస్):** సొంత ఖర్చులతో వార్డును అభివృద్ధి చేస్తామని హామీలు ఇచ్చి కౌన్సిలర్ గా గెలిచిన ప్రస్తుత కాంగ్రెస్ అసెంబ్లీ అభ్యర్థి బత్తుల లక్ష్మారెడ్డి ఆ వార్డులో ఏనాడు పర్యటించలేదని, సమస్యలనే తీర్చలేదని, అలాంటి చిత్తశుద్ధి లేని వ్యక్తి నిరంతరం ప్రజల మధ్యలో ఉంటూ బీఆర్ఎస్ అభ్యర్థిగా మీ ముందుకు వచ్చిన మీ బిడ్డ, మీ సేవకుడు నల్లమోతు భాస్కరరావు పై అసత్య ఆరోపణలు, అబాండాలను మోపుతున్నాడని, మిర్యాలగూడ పట్టణ బీఆర్ఎస్ పార్టీ యూత్ జనరల్ సెక్రెటరీ సాధినేని శ్రీనివాసరావు మండిపడ్డారు. గురువారం బీఆర్ఎస్ అభ్యర్థి భాస్కరరావును



అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరుతూ 6వ వార్డు ఇందిరమ్మ కాలనీలో భారీ బైక్ ర్యాలీ చేపట్టి, కారు గుర్తుకు ఓటు వేయాలని ఇంటింటి ప్రచారం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. గడచిన పదేళ్లుగా మిర్యాలగూడ నియోజకవర్గంలో వేల కోట్ల నిధులతో సీసీ రోడ్లు, బీటి రహదారుల నిర్మాణాలు సహా ఇతర డెవలప్ మెంట్ పనులను చేసింది ప్రజలు గుర్తించారన్నారు. ఇన్నాళ్లు ఎటువంటి పనులు చేయకుండా ఎన్నికల ముందు హడావిడి చేస్తూ తామేదో భవిష్యత్తులో మిర్యాలగూడను అభివృద్ధి చేస్తామని చెప్పుకోవటం హాస్యాస్పదంగా ఉందని, ఇలాంటి వారి మాయమాటలు నమ్మి మోసపోవద్దన్నారు. బీఆర్ఎస్ అభ్యర్థి నల్లమోతు భాస్కరరావు ఏ సమయంలో ఆపద వచ్చిన అటూ ఎన్ బీ ఆర్ ఫౌండేషన్ నుంచి మరో వైపు వ్యక్తిగతంగా భరోసాగా నిలుస్తారన్నది, ఆ సాయం పొందిన ప్రజలందరికీ తెలుసన్నారు. ప్రజలకు సేవ చేయటం మానేసి అబద్ధాలను ప్రచారం చేసి గెలవాలనుకుంటే ప్రజలు తగిన బుద్ది చెబుతారని, ఈ తరహా వ్యాఖ్యలు మానుకోవాలని బత్తుల లక్ష్మారెడ్డి సూచించారు. తెలంగాణ రాష్ట్రంలో మిర్యాలగూడ నియోజకవర్గంలో బీఆర్ఎస్ జెండా ఎగుర వేయడం ఖాయమన్నారు. ఈ కార్యక్రమములో వార్డు అధ్యక్షులు సుంకోజు మురళి చారీ, శ్రీనానన్న సైన్యం, వార్డు బిఆర్ఎస్ శ్రేణులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# బీఆర్ఎస్ పాలనలో పల్లెల సమగ్ర అభివృద్ధి..!

## – బీఆర్ఎస్ అభ్యర్థి నల్లమోతు భాస్కరరావు





**మిర్యాలగూడ నవంబర్ 16 (మనం న్యూస్):** రాష్ట్రాన్ని సాధించి అధికారం చేపట్టిన బీఆర్ఎస్ పార్టీ సీఎం కేసీఆర్ పాలనలో పల్లెలను సమగ్ర అభివృద్ధి చేసిందని, ఈ ఎన్నికల్లో ప్రజా సంక్షేమమే లక్ష్యంగా మేనిఫెస్టోని రూపొందించి ందని బీఆర్ఎస్ అభ్యర్థి నల్లమోతు భాస్కరరావు అన్నారు. గురువారం వేములపల్లి మండలం అన్నపురెడ్డిగూడెం, వేములపల్లి, రావు వారి గూడెం, తిమ్మారెడ్డి గూడెం, శెట్టిపాలెం, ఇటిక్యాల, బుగ్గ బావి గూడెం, శెట్టిపాలెం, ముండ్ల పహాడ్ గ్రామాల్లో బీఆర్ఎస్ ప్రగతి యాత్ర చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. గడచిన పదేళు ్లగా మిర్యాలగూడ నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేశామన్నారు. నాలుగు దశాబ్దాలుగా అన్ని వర్గాల ప్రజలకు సేవ చేస్తున్నట్లు చెప్పారు. రాష్ట్రంలో మరోసారి బీఆర్ఎస్ ప్రభుత్వం రానుందని మిర్యాలగూడ సమగ్ర అభివృద్ధికి ప్రణాళికను రూపొందించామని ఇక్కడి ప్రజలు ఎమ్మెల్యేగా మరోసారి ఛాన్స్ ఇవ్వాలని కోరారు. అత్యధిక మెజార్టీతో అసెంబ్లీకి పంపించాలని విజ్ఞప్తి చేశారు. తిమ్మారెడ్డి గూడెం నుంచి సుమారు 25 కుటుంబాలు బీఆర్ఎస్‌లో చేరగా వారిని పార్టీలోకి ఆహ్వానించారు. కాగా ఎమ్మెల్యే అభ్యర్థి భాస్కర రావును నవంబర్ 30 వ తేదీన జరిగే ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటేసి గెలిపించాలని కోరుతూ ఆయన సతీమణి నల్లమోతు జయ పట్టణంలోని గాయత్రి నగర్, మోడీ టౌన్ షిప్ లో ప్రచారం చేశారు. బీఆర్ఎస్ యువనేత నల్లమోతు సిద్ధార్థ సంతోష్ నగర్, ఇతర ఏరియాల్లో బీఆర్ఎస్ అభ్యర్థిని గెలిపించాలని కోరుతూ ప్రచారం చేపట్టారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ ఇరుగు మంగమ్మ, బీఆర్ఎస్ నేతలు కర్ణాకర్ రెడ్డి, యాదగిరి రెడ్డి, శేఖర్ రెడ్డి, కుర్ర చైతన్య, ఎడవెల్లి శ్రీనివాస్ రెడ్డి, చిర్ర మల్లయ్య యాదవ్, శంకర్ రెడ్డి, చల్లా ఆంజనేయులు పాల్గొన్నారు.

# అభివృద్ధి చేశా ఆశీర్వదించండి:గొంగిడి సునీత






**యాదగిరిగుట్ట, నవంబర్ 16 (మనం న్యూస్)** ఆలేరు నియోజకవర్గాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేశానని, మల్లాపురం గ్రామ ప్రజలు మాట ఇస్తే మాట తప్పరని తెలిసి మల్లాపురం గ్రామలో కోట్ల రూపాయలతో అభివృద్ధి సంక్షేమ పథకాలను చేశానని, మళ్లీ ఒక అవకాశం ఇస్తే మరింతగా మల్లపురమును అభివృద్ధిలో ముందుకు తీసుకువెళ్తానని బీఆర్ఎస్ అభ్యర్థి గొంగిడి సునీత అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా మల్లపురంలో ఎన్నికల ప్రచారంలో ఆమె పాల్గొన్నారు. మల్లపురం గ్రామంలోని మహిళలు గొంగిడి సునితకు నీరాజనాలు పలికారు. అడుగడుగునా గొంగిడి సునితకు అపూర్వ స్వాగతం లభించింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మల్లాపురం గ్రామాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేశానని మళ్లీ అవకాశం ఇస్తే మరిన్ని నిధులు తీసుకువచ్చి మల్లాపురం గ్రామాన్ని అభివృద్ధి చెందిన గ్రామముగా తీర్చిదిద్దే బాధ్యత నాదని అన్నారు. మల్లాపురం గ్రామ ప్రజలు చూపిస్తున్న ఆదరణ మరువలేనిదని అన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడక ముందు ఆలేరు నియోజకవర్గం ఎలా ఉండేదని రాష్ట్రం ఏర్పడిన తర్వాత ముఖ్యమంత్రి కేసీఆర్ సాధ్యంలో ఆలేరు నియోజకవర్గం ఎంత అభివృద్ధి చెందిందో ప్రజలు గమనించాలని అన్నారు. మల్లాపురం గ్రామాన్ని ఎంతో అభివృద్ధి చేశామని ఏదైనా ఉంటే మరింత రెట్టింపు ఉత్సాహంతో చేస్తానని అన్నారు. ఎన్నికల అనంతరం రాబోయేది టిఆర్ఎస్ ప్రభుత్వమేనని దళిత బంధు బీసీ బందు గృహలక్ష్మి పథకాలను మల్లాపురంలో నూటికి నూరు శాతం అమలు చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మల్లాపురం సర్పంచ్ కర్రె వెంకటయ్య, జడ్పిటిసి తోటకూరి అనురాధ,మాజీ జెడ్పిటిసి కార్యకమలమ్మ, బీఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# లాప్టాప్ గుర్తుకే మన ఓటు

## –మునుగోడు నియోజకవర్గం స్వతంత్ర ఎమ్మెల్యే అభ్యర్థి బుష్పాక వెంకటయ్య



**మనం న్యూస్ నాంపల్లి:** మునుగోడు నియోజకవర్గ అభివృద్ధి చెందాలంటే స్వతంత్ర ఎమ్మెల్యే అభ్యర్థి లాప్టాప్ గుర్తుకు ఓటు వేసి బుష్పాక వెంకటయ్య ఆశీర్వదించాలని అన్నారు. మునుగోడు నియోజక వర్గం అగ్రవర్ణ పాలల్లో బంధీ అయిందని స్వాతం త్రం వచ్చిన దగ్గరనుంచి ఇప్పటివరకు బడుగు బలహీన వర్గాలు అసెంబ్లీకి వెళ్లలేదని అన్నారు. మునుగోడు నియోజకవర్గం ప్రతి గ్రామం అభివృద్ధి చెందాలంటే ప్రతి ఒక్కరు అత్యధిక మెజార్టీతో కెమెర గుర్తుకే ఓటు వేసి గెలిపించాలని అన్నారు ప్రతి మండలానికి డిగ్రీ కాలేజీ పిజి కాలేజీ విద్య ఉచితంగా అందిస్తానని హామీ ఇచ్చారు ప్రతి మండలానికి ఐటిఐ కాలేజ్ ప్రతి మండలానికి ఉచిత వైద్యం 150 పడకల హాస్పిటల ప్రతి ఒక్కరికి అందుబాటులో ఉంటుంది అన్నారు. రైతులకు 24 గంటల కరెంటు ఉచితంగా అందిస్తానన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన దగ్గర నుంచి నిరుద్యో గంతో యువత ఆత్మహత్యలు చేసుకుంటున్నారు. ప్రభుత్వాలు వారి కోసం ఎలాంటి కార్యక్రమాలు చేపడం బాధాకరం మునుగోడు నియోజకవర్గం ప్రజలు ఓటు వేసి ఆశీర్వదిస్తే ఏ గ్రామానికైనా అర్ధగంటలో ఉంటాను వారి సమస్యలు అక్కడే పరిష్కరిస్తాను ప్రజలు కోరుకునే నాయకుడిగా ప్రజల మనిషిగా అడుగడుగునా ప్రతి ఇంటి సమస్యను పరిష్కరిస్తాను రేషన్ కార్డు సమస్య ఉన్న పింఛన్ సమస్య ఉన్న ప్రభుత్వ పథకాలు నా మునుగోడు ప్రజలకు చేరే విధంగా అనుక్షణం వారి బాగు కోసం కష్టపడి పని చేస్తాను నిజాయితీ నా ఊపిరి ఓటు హక్కు రూ 500 కు బిర్యానీకి కోటర్ మందు సీసాకు ,వెయ్యి రూపాయలకు మీ కుటుం బం మీ పిల్లల భవిష్యత్తు అమ్ముకోవద్దు నియోజక వర్గం అభివృద్ధి చెందాలంటే కెమెర గుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఆయన కోరారు. డబ్బులు ఇచ్చి ఓటు కొనుక్కునేవాళ్లు అభివృద్ధి చేయరు డబ్బు తీసుకోకుండా ఓటు వేయండి స్వాతంత్రం వచ్చిన కానుంచి వివిధ పార్టీలు మునుగోడు నియోజకవర్గంలో అభివృద్ధి చేస్తాము సాగునీరు అందిస్తాం అన్నారు అవినీతి మూటలు అయినాయి రాజకీయ నాయకుల మాటలు నమ్మి మోసపోకండి నిజాయితీగా ఓటు వేయండి ప్రతి కుటుంబాలలో మార్పు తీసుకు వస్తాం మునుగోడు ప్రజలారా ప్రతి ఇంటికి కాళ్లు మొక్కి చెబుతున్న మీ 5 ఏళ్ల భవిష్యత్తు మీరు వేసే ఓటు పై ఆధారపడి ఉంది అన్నారు.

## ఆర్థిక సహాయం అందజేత



**ఆత్మకూరు(ఎం), నవంబర్ 16 (మనం న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూర్ (ఎం) మండలం తిమ్మాపూర్ గ్రామంలో బుధవారం రాత్రి తోటకురి నర్సయ్య మరణించడం జరిగింది. ఆత్మకూర్(ఎం)బీ ఆర్ స్ పార్టీ మండల నాయకులు వారి కుటుంబాన్ని పరామర్శించి, ఆలేరు ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్ రెడ్డి సహకారంతో 5వేల రూపాయలు ఆర్థిక సహాయం అందచేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు బీసు చందర్ గౌడ్, మార్కెట్ డైరెక్టర్ గడ్డం దశరథ గౌడ్, జిల్లా డైరెక్టర్ కోరే బిక్షపతి, గ్రామశాఖ అధ్యక్షులు కోమిరెల్లి నర్సి రెడ్డి, మండల ఉప-అధ్యక్షుడు గొడ్డేటి శ్రీను, తుమ్మల మహేందర్ రెడ్డి, మధుసూదన్ రెడ్డి, నర్సి రెడ్డి, మలయ్య తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ సాయిబాబా అభిషేకంలో పాల్గొన్న చిరుమర్తి లింగయ్య





**చిట్యాల, నవంబర్ 16(మనం న్యూస్ ):** చిట్యాల మండలం వట్టిమర్తి గ్రామం లోని శ్రీ షిరిడి సాయిబాబా గుడి వద్ద జరిగిన అభిషేక కార్యక్రమం లో నకిరేకల్ శాసనసభ్యుడు చిరుమర్తి లింగయ్య పాల్గొని శ్రీ షిరిడి సాయిబాబాకు అభిషేకం నిర్వహించి ప్రత్యేక పూజలు చేసారు. ఈ కార్యక్రమం యిమ్మడి వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో జరిగింది. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ ఆది మల్లయ్య, మున్సిపాలిటీ వైస్ చైర్మన్ కూరెళ్ళ లింగస్వామి, పట్టణ పార్టీ అధ్యక్షులు పొన్నం లక్ష్మయ్య, వనమా వెంకటేశ్వర్లు, పాటి మాధవరెడ్డి, గుండెబోయిన సైదులు, గోధుమ గడ్డ జలంధర్ రెడ్డి, కునూరు సంజయ్ దాస్, తేరటుపల్లి హనుమంతు, జమాండ్ల శ్రీనివాస్ రెడ్డి, సిలివేరు శేఖర్, రంగ వెంకన్న, రాచకొండ కృష్ణయ్య, శీలా సత్యనారాయణ, మందడి జనార్దన్ రెడ్డి, ఏనుగు నరసింహారెడ్డి తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## గడపగడపకు బిఆర్ఎస్ ప్రచారం



**ఆత్మకూరు(ఎం), నవంబర్ 16 (మనం న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూర్(ఎం) మండల కేంద్రంలో ఆలేరు బీఆర్ఎస్ పార్టీ ఆలేరు నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి గొంగిడి సునీత మహేందర్ రెడ్డికి మద్దతుగా గురువారం స్థానిక సాయి బాబా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి, వారి కూతుర్లు అంజనీ రెడ్డి , హర్షిత రెడ్డిలు స్థానిక బీ ఆర్ స్ నాయకులతో కలిసి గడప గడపకి తిరుగుతూ తెలంగాణ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు ప్రజలకి వివరిస్తూ ప్రచారం చేసి కారు గుర్తుకు ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. ముచ్చటగా మూడవసారి కేసీఆర్ ని ముఖ్యమంత్రి ని చేయాలని ప్రచారం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో స్థానిక బీ ఆర్ స్ నాయకులు పాల్గొన్నారు.

## బీర్ల ఐలయ్య గెలుపు కోసం కూతురు బీర్ల అరుంధతి ప్రచారం



**యాదగిరిగుట్ట, నవంబర్ 16 (మనం న్యూస్)** ఆలేరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి బీర్ల ఐలయ్య చేతి గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని బీర్ల ఐలయ్య కూతురు బీర్ల అరుంధతి ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా యాదగిరిగుట్ట పాతగుట్టలో ప్రతి గడపగడపకు ప్రచారంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సాధునెని మధుకర్ ఆధ్వర్యంలో నిర్వహించిన గడపగడప ప్రచారంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి బీర్ల ఐలయ్య కూతురు అరుంధతి గడపగడప ప్రచారంలో పాల్గొనడం జరిగింది. అరుంధతికి మహిళలు యువతులు నుండి ఆదరణ లభించింది. కాంగ్రెస్ పార్టీ చేతి గుర్తుకు ఓటు వేసి బీర్ల ఐలయ్యను గెలిపించాలని గడపగడపకు ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. సాదునేని మధుకర్ మాట్లాడుతూ ఆలేరు నియోజకవర్గంలో మొట్టమొదటిసారిగా కాంగ్రెస్ పార్టీ బీసీ కి అవకాశం కల్పించిందని బీసీ నాయకుడు అయిన బీర్ల ఐలయ్య తన సొంత ఖర్చులతో పేద మధ్యతరగతి కుటుంబంకులను స్వచ్ఛంద సంస్థల ద్వారా ఫిల్టర్ వాటర్ ను ఏర్పాటు చేయడం జరిగిందని కరోనా సమయంలో సైతం ప్రజలకు వెన్నుదన్నుగా నిలిచారని ఏ ఆపది వచ్చిన బీర్ల ఐలయ్య మీకు నేను అండగా ఉంటానని ముందుకు రావడంతో ప్రజల ఆదరణ పెరిగిందని అన్నారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్‌లో టీడీపీ నాయకుల చేరికలు



**ఆత్మకూరు(ఎం), నవంబర్ 16 (మనం న్యూస్):** ఆత్మకూరు మండల కేంద్రం లో గురువారం తెలుగు దేశం పార్టీ మండల ప్రధాన కార్యదర్శి సామ కృష్ణారెడ్డి, జిల్లా సీనియర్ నాయకులు బచ్చు రాధాకిషన్ వారి కార్యకర్తలు 30 మందితో బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ప్రతికంఠం పూర్ణచందర్ రాజు సమక్షంలో బిఆర్ఎస్ తీర్థం పుచ్చుకున్నారు. ఈ సందర్భ ంగా పూర్ణచందర్ రాజు మాజీ జెడ్పీటిసి మాట్లాడుతూ వీరితో మండలములో టీడీపి ఖాళీ అయిందని తెలిపారు. ఆలేరులో బిఆర్ఎస్ మూడవసారి గెలుస్తుందని ఈసారి గొంగిడి సునిత మహేందర్ రెడ్డి మెజారిటీతో గెలిచి మంత్రి కాబోతున్నారని జోస్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎంపిటీసి యాస కవితా ఇంద్రారెడ్డి, కోరె బిక్షపతి, యండి అజీం, సోలిపురం అరుణ, రవి, మాద సత్తయ్య, శంతన్ రాజు తదితరులు పాల్గొన్నారు.

## పోలింగ్ కేంద్రాలను పరిశీలించిన డిసిపి రాజేష్ చంద్ర



**వలిగొండ, నవంబర్ 16(మనంన్యూస్):** వలిగొండ మండల ంలోని రెడ్లరేపాక, వలిగొండ పట్టణ కేంద్రంలోని పోలింగ్ కేంద్రాలను గురువారం రాచకొండ కమిషనరేట్ పరిధిలో భువనగిరి డిసిపి రాజేష్ చంద్ర పరిశీలించారు. ఈ సందర్భంగా పోలింగ్ కేంద్రాల నిర్వహణలో తీసుకోవాల్సిన జాగ్రత్తలను సూచించారు. ఈ కార్యక్రమంలో ఏసీపీ మొగులయ్య, సిఐ మోతీ రామ్ వలిగొండ ఎస్ ఐ పెండ్యాల ప్రభాకర్ ఉన్నారు.

## రమణారెడ్డి సేవలు మరువలేనివి



**వలిగొండ, నవంబర్ 16 (మనం న్యూస్):** వలిగొండ పట్టణ కేంద్రంలో 40 సంవత్సరాలు వలిగొండ సర్పంచ్ గా ఎన్నికై ఎనలేని సేవలందించిన దివంగత కుంభం రమణా రెడ్డి సేవలు మరువలేనివి అని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకుడు, భువనగిరి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కుంభం అనిల్ కుమార్ రెడ్డి అన్నారు. గురువారం వలిగొండ పట్టణ కేంద్రంలో రమణారెడ్డి వర్ధంతి సందర్భంగా విగ్రహానికి పూల మాల వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో కుంభం విద్యాసాగర్ రెడ్డి, కుంభం వెంకట పాపిరెడ్డి, కాంగ్రెస్ పార్టీ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ పార్టీలో చేరికలు



**ఆత్మకూర్(ఎం), నవంబర్ 16 (మనం న్యూస్):**మండలంలోని పల్లెపహాడ్ గ్రామం నుండి బిఆర్ఎస్ కి పార్టీ చేసే సంక్షేమ పథకాలనకు ఆకర్షతులై కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేసి గురువారం బిఆర్ఎస్ పార్టీలో చేరడం జరిగింది. చేరిన వారిలో కొత్తపెల్లి కృష్ణ, కాలే సురేందర్, బత్తిని పవన్లకు పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో కె హెచ్ ఆర్ ఫౌండేషన్ అధినేత కొప్పుల హరిదీప్ రెడ్డి, మరియు మండల పార్టీ అధ్యక్షుడు బీసు చందర్ గౌడ్, పల్లెపాడు గ్రామ శాఖ అధ్యక్షులు కాలె మల్లేష్, మాజీ ఎంపీటీసీ సుంకరి పరుశురాములు, పల్లెపాడు సెక్రటరీ జనరల్ కొత్తపెల్లి పెంటయ్య, బిఆర్ఎస్వి సెక్రటరీ జనరల్ గజ్జెల్లి మహేష్, ఆకుల వెంకయ్య, నియోజకవర్గ యూత్ కార్యదర్శి చెన్నూరు రాజు, మరియు తదితరులు పాల్గొన్నారు.

# ఆలేరులో బీఆర్ఎస్ పార్టీ 40 వేలు పైచిలుకు ఓట్లతో గెలుపొందుతుంది

### -డిసిసిబి చైర్మన్ గొంగిడి మహేందర్ రెడ్డి

**యాదగిరిగుట్ట, నవంబర్ 16 (మనం న్యూస్ )** గతంలో ఆలేరు ఎడారి ప్రాంతంగా ఉండేదని తెలంగాణ రాష్ట్రం సిద్ధించిన తర్వాత ముఖ్యమంత్రి కెసిఆర్ సారధ్యంలో ఎన్నో అభివృద్ధి సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టారని ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్రెడ్డి 4వేల కోట్ల రూపాయలతో అభివృద్ధి సంక్షేమ పథకాలను చేశారని, నేడు ఆలేరు ఎటు చూసినా పచ్చదనంతో కనబడుతుందని డిసిసిబి చైర్మన్ గొంగిడి మహేందర్ రెడ్డి అన్నారు. గురువారం యాదగిరిగుట్ట లోని గొంగిడి నిలయంలో కాంగ్రెస్ బిజెపి పార్టీల నుండి నాయకులు కార్యకర్తలు బీఆర్ఎస్ పార్టీలో చేరారు. వారికి పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించా రు. మండలం రంగాపురం గ్రామం నుండి 150 మంది కాంగ్రెస్ పార్టీ నాయకులు బీఆర్ఎస్ పార్టీలో చేరారు,



బొమ్మలరామారం మండలం మల్యాల గ్రామం నుండి 150 మంది కాంగ్రెస్ పార్టీ నాయకులు బీఆర్ఎస్ పార్టీలో చేరారు గంగపుత్ర సంఘం నుండి 200 మంది బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఆలేరు నియోజక వర్గంలోని కొలనుపాక గ్రామంను బుడిగజంగాల కాలనీ నుండి 150 మంది బీఆర్ఎస్ పార్టీలో చేరారు. వీరికి పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన అనంతరం ఆయన మాట్లాడుతూ. ఆలేరు నియోజకవర్గ ప్రజలు అభివృద్ధి కావాలా అంధకారం కావాలా ఆలోచించుకోవాలని అన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ రైతులకు 24 గంటల ఉచిత విద్యుత్తు రైతుబంధు రైతు బీమా తో పాటు నాణ్యమైన ఎరువులను అందిస్తున్నారని కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ వృద్ధులకు వికలాంగులకు పెన్షన్లు దళిత బంధు బీసీ బందు గృహలక్ష్మి పథకాల ద్వారా ఎంతో మంది లబ్ధి పొందారని ఆలేరు నియోజకవర్గంలో బీఆర్ఎస్ గ్రాఫ్ పెరిగిందని గొంగిడి సునీత మహేందర్ రెడ్డి చేసిన అభివృద్ధి సంక్షేమ పథకాలతో ఎన్నికల్లో 40 వేల ఓట్ల పైచిలుకు మెజారిటీతో గొంగిడి సునీత గెలవడం ఖాయమని అన్నారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు ఏవేవో హామీలతో ప్రజల ముందుకు వస్తారని ప్రజలు వాటిని నమ్మి మోసపోవద్దని విజ్ఞతతో ఆలోచించి బిఆర్ఎస్ పార్టీకి ఓటు వేయాలని అన్నారు.ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## బీర్ల ఐలయ్య సతీమణి బీర్ల అనిత గడపగడపకు ప్రచారం



**ఆత్మకూరు(ఎం), నవంబర్ 16 (మనం న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూర్ ఎం మండల కేంద్రంలో ఆలేరు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి బీర్ల ఐలయ్య సతీమణి బీర్ల అనిత గురువారం గడప గడపకు ప్రచారం నిర్వహించారు.

## గౌడ ఆత్మీయ సమ్మేళనాని విజయవంతం చేయండి



**యాదగిరిగుట్ట,నవంబర్ 16 (మనం న్యూస్)** గౌడులందరూ అత్యధిక సంఖ్యలో హాజరై గౌడ ఆత్మీయ సమ్మేళనంను విజయవంతం చేయాలని మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ గడ్డమీది రవీందర్ గౌడ్ అన్నారు. గురువారం యాదగిరిగుట్టలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ దొంతిరి సోమిరెడ్డి ఫంక్షన్ హాల్‌లో ఏర్పాటు చేసిన గౌడ ఆత్మీయ సమ్మేళనానికి రాజపేట, యాదగిరిగుట్ట, ఆలేరు 3 మండలాల నుండి గౌడన్నలు అందురు అధిక సంఖ్యలో హజరై గౌడ ఆత్మీయ సమ్మేళనం విజయవంతం చేయలని ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో రాజపేట ఎంపిపి గోపగాని బాలమణి యాదగిరి గౌడ్, మునిపల్ వైస్ చైర్మన్ మొరిగాడి మాధవి వెంకటేష్ గౌడ్, ఆరె యాదగిరి గౌడ్, మూటకొండూరు వైస్ ఎంపిపి ఇల్లెందు మల్లేష్, గౌడ్, పుట్ట మల్లేష్ గౌడ్, గనగాని శంకర్ గౌడ్, పాండవుల లక్ష్మణ్, మిట్ట వెంకటయ్య, కసావు శ్రీనివాస్ గౌడ్, పాండవుల భాస్కర్ పాల్గొన్నారు.

## ఉద్యమకారుల ఆత్మీయ సమ్మేళనానికి ముఖ్యఅతిథిగాప్రొఫెసర్ కోదండరాం



**నకిరేకల్, నవంబర్ 16,(మనం న్యూస్):** ఈరోజు నకిరేకల్ పట్టణ కేంద్రంలోని గీత మందిర్ లో జరిగిన తెలంగాణ ఉద్యమకారుల ఆత్మీయ సమ్మేళనానికి ముఖ్యఅతిథిగా ప్రొఫెసర్ కోదండరాం హాజర్కెరు.ఈ సందర్భంగా కోదండరాం మాట్లాడుతూ... కేసిఆర్ పదేపదే మాట్లాడుతూ తెలంగాణ కోసం చావు నోట్లో తలకాయ పెట్టి తెలంగాణ తెచ్చానని మాయ మాటలు మాట్లాడుతున్నాడని,నిజంగా తెలంగాణ కోసం కొట్లాడింది, ఆత్మ బలిదానాలు చేసింది తెలంగాణ విద్యార్థులు మరియు తెలంగాణ ప్రజలు మాత్రమే అన్నారు.రాబోయే ఎన్నికల్లో ఓడించి తెలంగాణ ఇచ్చిన కాంగ్రెస్ ని గెలిపించాలని,అదేవిధంగా నకిరేకల్‌లో కాంగ్రెస్ అభ్యర్థి వేముల వీరేశాన్ని గెలిపించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి కాంగ్రెస్ అభ్యర్థి వేముల వీరేశం మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీకి మద్దతు తెలిపిన మా గురువు కోదండరాం సార్ కు నేనెప్పుడూ రుణపడి ఉంటాను అని అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు గోపాల్ రెడ్డి,మాజీ బిసి కార్పొరేషన్ చైర్మన్ పూజర్ల సాంబయ్య,యానాల లింగారెడ్డి,గురువారెడ్డి, గోన రెడ్డి ధర్మార్జున్ రెడ్డి,బొమ్మ కొమరయ్య,గాజుల శీను, వెంకటేశ్వరరావు, బాణాల రామ్ రెడ్డి ,గూడూరు సుధాకర్ రెడ్డి,ఎర్ర శంభూ లింగారెడ్డి, రాయికృష్ణ,మాచర్ల సైదులు, తెలంగాణ ఉద్యమకారులు పాల్గొన్నారు.

## పిల్లుట్ల రఘుకు అండగా బిజేపి నుండీ చేరికలు



**హుజూర్ నగర్,నవంబర్16,మనంన్యూస్:** సింహం గుర్తు పై ఎమ్మెల్యే అభ్యర్థి గాపోటీచేస్తున్న పిల్లుట్ల రఘు అన్న కు తోడుగా ఉంటామని హుజూర్ నగర్ పట్టణం నుంచి పలు బిజెపి కుటుంబాలు గురువారం చేరారు . కాంగ్రెస్ టిఆర్ఎస్ పార్టీల అభ్యర్థుల ఓటమే లక్ష్యం గా రఘు అన్న కోసం ప్రజల స్వచ్ఛందంగా అభిమానులు వస్తున్నారని ఓజో టీమ్ సభ్యులు కాకునూరి శివారెడ్డి అన్నారు. హుజూర్నగర్ పట్టణంలో బిజెపి పార్టీకి చెందిన 30 మంది నాయకులు లక్ష్మణ్, ఉపేందర్, సోమరాజు, బందరి శివ, సాయి, నాగరాజు, కృష్ణ ,విజయ్, కుమారి, సైదులు, మురళి, విజయ్, తదితరులు రఘు అన్న ఆధ్వర్యంలో ఎఐఎఫ్ బి సింహం గుర్తు పార్టీలో చేరినారు.. రఘున్న చేసే సేవ కార్యక్రమాలకు బానిసలై అభిమానులుగా మారి ఈ నిర్ణయం తీసుకున్నట్లు వారు తెలిపారు.. ఈ సందర్భంగా కాకు నూరి శివారెడ్డి మాట్లాడుతూ గత మూడు సంవత్సరాల నుంచి అలుపెరుగని ప్రజాసేవ లక్ష్యంగా పనిచేస్తున్న రఘన్నకు తోడుగా తాము నిద్రహారాలు మని పని చేస్తున్నామని, సింహం గుర్తు రఘున్న కోసం ప్రజల గుంపును తయారుచేసి ఆర్మీ సైన్యంలా పనిచేసి కాంగ్రెస్,టీఆర్ఎస్ పార్టీలపై యుద్ధం చేసి సింహం గుర్తుతో రఘు అన్నను ఎమ్మెల్యేగా గెలిపించుకుంటామన్నారు.. ఈ కార్యక్రమంలో ఎఐఎఫ్ బి పార్టీ సింహం గుర్తు కార్యకర్తలు, రఘన్న అభిమానులు, ఓజో ఫౌండేషన్ సభ్యులు పాల్గొన్నారు.

## మునుగోడు నియోజకవర్గ స్వతంత్ర అభ్యర్థిగా మాధగోని వెంకటేశ్వర్లు




**మునుగోడు నవంబర్ 16 (మనం న్యూస్):** మునుగోడు మండలంలోని రతిపల్లి గ్రామానికి చెందిన మాధగోని వెంకటేశ్వర్లు (ozon goud) నియోజకవర్గ ఎమ్మెల్యే స్వతంత్ర అభ్యర్థిగా పోటీలో ఉంటున్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రజలందరూ బిస్కెట్ గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని కోరారు నియోజకవర్గ అభివృద్ధి కోసం కృషి చేస్తానని అన్నారు.

## మిర్యాలగూడలో కాంగ్రెస్ జెండా ఎగుర వేస్తాం..!



### - కాంగ్రెస్ అభ్యర్థి బత్తుల లక్ష్మారెడ్డి

**మిర్యాలగూడ నవంబర్ 16 (మనం న్యూస్):** తెలంగాణ రాష్ట్రాన్నిచ్చిన కాంగ్రెస్ పార్టీ జెండాను మిర్యాలగూడలో ఎగుర వేస్తామని ఆ పార్టీ అభ్యర్థి బత్తుల లక్ష్మారెడ్డి దీమా వ్యక్తం చేశారు. గురువారం అడవిదేవులపల్లి మండలంలోని దూద్య తండా నుంచి ప్రారంభమైన ఎన్నికల ప్రచారం వస్రం తండా, చాంప్ల తండా, గోన్య తండా, బంజార తండ, ఇతర గ్రామాల్లో సాగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమంలో డీసీసీ అధ్యక్షుడు కేతావత్ శంకర్ నాయక్, బ్లాక్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ పొదిల శ్రీనివాస్, మండల పార్టీ ప్రెసిడెంట్ బాలు నాయక్, సర్పంచులు, ఎంపీటీసీ లు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు మరియు బిఎల్ఆర్ బ్రదర్స్ పాల్గొన్నారు.

## మిర్యాలగూడలో ఐటీ అధికారుల దాడులు..!



**మిర్యాలగూడ నవంబర్ 16 (మనం న్యూస్) :** నల్గొండ జిల్లా మిర్యాలగూడలో గురువారం తెల్లవారుజామున 4 గంటల నుంచే ఇన్ కం టాక్స్ అధికారులు దాడులు చేశారు. సుమారు 40 మంది అధికారులు నాలుగు బృందాలుగా ఏర్పడి కాంట్రాక్టర్ వింజం శ్రీధర్ నివాసంతో పాటు ప్రముఖ రైస్ మిల్ వ్యాపారవేత్తలైన బండారు కుశలయ్య, రంగా రంజిత్, శ్రీధర్, రేపాల అంతయ్య లకు చెందిన మహా తేజ, ఎంఆర్ఐ, కీర్తి రైస్ మిల్లుల్లో ఐటీ అదికారులు దాడులు చేశారు. వారి కుటుంబ సభ్యులకు సంబంధించిన బ్యాంకు ఖాతాలను పరిశీలించడంతో పాటు విలువైన డాక్యుమెంట్లను స్వాధీనం చేసుకున్నట్లు తెలుస్తోంది.